www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
10.09.2024
సంపుటి:2 సంచిక:317

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక



## భారత్ లో తొలి మంకీపాక్స్ కేసు

- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటన

**విశాలభారతి, వెబ్ డెస్క్:**

కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్(MPox) అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది. అతడిని పాజిటివ్‌గా

..మిగతా 2 లో

## ఫిరాయించినోళ్లకు గట్టి దెబ్బ



- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి
- స్పీకర్ కు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు
- నాలుగు వారాల గడువు..
- లేదంటే తామే సుమోటోగా తీసుకుంటామన్న కోర్టు

**పార్టీ మారిన ఎమ్మెల్యేలకు షాక్ ఇచ్చే తీర్పునిచ్చింది తెలంగాణ హైకోర్టు. సదరు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది హైకోర్టు ధర్మాసనం. తాము చెప్పినట్లుగా నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోకపోతే.. సుమోటోగా కేసు స్వీకరించి మళ్లీ విచారణ ప్రారంభిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు తీర్పుతో బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలలో టెన్షన్ పెరిగిపోయింది. అసెంబ్లీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? హైకోర్టు ఎలా రియాక్ట్ అవుతుందోనని ఉత్కంఠ నెలకొంది.**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి పై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని న్యాయస్థానాల తీర్పులను, ఫిరాయింపు చట్టం నిబంధనలను కోర్టు దృష్టి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ధర్మాసనం.. పలు దఫాలుగా వాదనలు విన్నది. అనంతరం తీర్పును సోమవారం ఉదయానికి వాయిదా వేసింది. ఈ కేసులో హైకోర్టు ఏం తీర్పు ఇస్తుందోనని అంతా ఉత్కంఠగా ఎదురు చూశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ స్పీకర్ కార్యాలయ కార్యదర్శిని ఆదేశించింది న్యాయస్థానం. మరి స్పీకర్ కార్యాలయం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు వీరే.. దానం నాగేందర్, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎం సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి.

**చెంప పెట్టులా హైకోర్టు తీర్పు :హరీశ్ రావు**

హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యం మీద నమ్మకం పెరిగేలా ఉందని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఈ కోర్టు చెంపపెట్టులా ఉందన్నారు. కచ్చితంగా రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయని.. ఎన్నికలు వచ్చినప్పుడు గులాబీ జెండా ఎగరడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామిక విధానాలకు చెంపపెట్టు అని పేర్కొన్నారు. తెలంగాణ హైకోర్టు ర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యమన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని హరీశ్‌రావు పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమన్నారు.

**కోర్టులు గతంలోనూ ఇలాగే స్పందించి ఉంటే బాగుండేది: అద్దంకి దయాకర్**

హైకోర్టు తీర్పుపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ తనదైన శైలిలో స్పందించారు. కోర్టులు గతంలో కూడా ఇలాగే స్పందించి ఉంటే బాగుండేదన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారడాన్ని ప్రశ్నిస్తూ.. స్పీకర్ కు సంబంధించి కొన్ని గైడ్‌లైన్స్ ఇవ్వడం అనేది ఆహ్వానించదగినదని, స్పీకర్ నిర్ణయం కోసం వేచి చూడాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో రాజ్యాంగ బద్ధంగా, చట్టబద్ధంగానే నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యేల

..మిగతా 2 లో



## మేడారం అడవుల్లో విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ విచారణ

- టోర్నడోలా బీభత్సం వల్లే అడవులు ధ్వంసం
- మేఘాలు కిందకు వచ్చి బరస్ట్ కావడంతోనే చెట్లు నేలకూలాయి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ములుగు జిల్లా మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ, వాతావరణ శాఖ విచారణ చేపట్టింది. అడవుల్లో వాతావరణ పరిస్థితులను ఎన్ఆర్ఎస్సీ నమోదు చేసుకుంది. 2018 జనవరి 22న మేడారంలోని చిలకల గుట్టలో టోర్నడోలాంటి సుడిగాలి బీభత్సం సృష్టించింది. మేడారంలో అడవుల్లో టోర్నడోలా బీభత్సం వల్లే అడవులు ధ్వంసమైనట్టు అధికారులు నిర్ధారణకు వస్తున్నారు.అలాగే

..మిగతా 2 లో

## అసలైన త్యాగం బాపూజీదే..

- కేసీఆర్ కు ఆశ్రయం ఇచ్చింది ఆయనే..
- కేసీఆర్ కలెక్షన్లు.. ఎలక్షన్లు తప్ప చేసిందేమీ లేదు
- నైపుణ్య శిక్షణ కోసమే స్కిల్ యూనివర్సిటీ
- గత ప్రభుత్వం చేనేతలకు విస్మరించింది
- సినీ తారల తళుకులు తప్ప ఏమిలేదు
- చేనేతలను ఆదుకుంటాం
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి





**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

నగరంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ విద్యార్థులు హ్యాండ్లూమ్ టెక్నాలజీ కోర్సుల్లో చేరాలంటే ఇప్పటివరకూ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఐఐహెచ్‌టీ ప్రారంభించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా చర్యలు తీసుకోలేదన్నారు. మన రాష్ట్రానికి సైతం ప్రత్యేకంగా ఇనిస్టిట్యూట్ ఐఐటీహెచ్ ఉండి తీరాలని ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఐఐహెచ్‌టీ గురించి తమ దృష్టికి వచ్చిన వెంటనే తెలంగాణలో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

**ఐఐహెచ్‌టీకి కొండా లక్ష్మణ్ బాపూజీగా నామకరణం.**

ఎలక్షన్, సెలెక్షన్, కలెక్షన్ చేసిన వారి చర్యలు ఎన్నటికీ త్యాగం అనిపించుకోవని, తెలంగాణ కోసం పదవిని వదిలేసిన కొండా లక్ష్మణ్ బాపూజీది అసలు సిసలైన త్యాగమని కొనియాడారు. త్యాగానికి మారుపేరు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్న

..మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

- ప్రతీ హామీ అమలు చేసి తీరుతాం
- కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు
- సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాడు
- టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ గౌడ్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల

..మిగతా 2 లో



## హైడ్రా కేసులపై కోర్టుకు ఉద్యోగులు

- ముందస్తు బెయిల్ కోసం పిటిషన్
- అనుమతుల వ్యవహారంలో ఉద్యోగులపై కేసులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ నగరంలో 'హైడ్రా' దూకుడు కొనసాగుతోంది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. అటు, అక్రమ నిర్మాణాలకు అనుమతిచ్చిన అధికారులపైనా ప్రభుత్వ ఆదేశాలతో చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. అనుమతులకు సంబంధించి పలువురు

..మిగతా 2 లో

## పేదల జోలికొస్తే ఊరుకోం

- హైడ్రాపై వ్యతిరేకత
- ముందు హామీల అమలు చేయండి
- విల్లాలు, ఫామ్ హౌస్ లు కూలిస్తే ఓకే
- కానీ పేదోళ్ల ఇండ్లు కూలిస్తే ఊరుకోం
- కేంద్రమంత్రి బండి సంజయ్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. కరీంనగర్ క్లాక్ టవర్

..మిగతా 2 లో

## వరద బాధితులకు కేంద్రం సాయం ప్రకటించింది

- దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలి
- రాష్ట్ర ప్రభుత్వం చర్యలపై దృష్టి సారించాలి
- ప్రజల దృష్టిని మరల్చేందుకే హైడ్రా
- మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ



..మిగతా 2 లో



## పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని రద్దు చెయ్యాలి

- వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదు
- ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ చేశాం అంతే
- కూనంనేని సాంబశివరావు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో

..మిగతా 2 లో

## పీఏసీ చైర్మన్ గా ఆరికెపూడి గాంధీ

- ఎస్టిమేషన్ కమిటీ చైర్ పర్సన్‌గా పద్మావతి రెడ్డి
- పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే కె.శంకరయ్య
- బీఆర్ఎస్ తీవ్ర అభ్యంతరం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ శాసన సభ మూడు కమిటీలను ఏర్పాటు చేసింది. పబ్లిక్ అకౌంట్స్, ఎస్టిమేషన్, పబ్లిక్ టేకింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా శాసనసభ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికపూడి గాంధీని, ఎస్టిమేషన్ కమిటీ చైర్‌పర్సన్‌గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి పద్మావతి రెడ్డిని, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే

..మిగతా 2 లో

## హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్

..మిగతా 2 లో

- తొలిసారి డీజీపీ ర్యాంకు అధికారికి బాధ్యతలు





# ఫిరాయించినోళ్లకు గట్టి దెబ్బ

**మొదటిపేజీ తరువాయి**

పార్టీ మార్పు అనేది కేసీఆర్ వైఫల్యం నుంచే వస్తుందని తెలుసుకోవాలని అవసరం ఉందని, కేటీఆర్, హరీష్ రావు కు నాయకత్వ సమస్యలు రావడం కేసీఆర్ బయటకి రాకపోవడం వల్ల పార్టీ మీద నమ్మకం లేక పార్టీ మారే పరిస్థితి వచ్చిందని చెప్పారు.

**డివిజన్ బెంచ్ కు అప్పీలు చేస్తాం**
**- కడియం శ్రీహరి**

పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు వెలువరించిన తీర్పు పైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించారు. హైకోర్టు తీర్పు మీడియా ద్వారా తెలిసిందని తానింకా పూర్తి జడ్జిమెంట్ ను చూడలేదని పేర్కొన్న ఆయన ఏది ఏమైనా న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో అవసరం అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ కు అప్పీలు చేస్తామన్నారు. పార్టీ పెద్దలతోనూ, న్యాయ నిపుణులతోనూ చర్చించి దీనిపై నిర్ణయం తీసుకుంటామని కడియం శ్రీహరి పేర్కొన్నారు.



# భారత్ లో తొలి మంకీపాక్స్ కేసు

**మొదటిపేజీ తరువాయి**

నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 Mpox వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు.

ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. mpox క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి Mpox తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది.

ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్(Mpox) వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో Mpox కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి



# మేడారం అడవుల్లో విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ విచారణ

**మొదటిపేజీ తరువాయి**

మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ప్రభుత్వానికి అటవీ రక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్ని రెండు రోజుల క్రితం నివేదిక ఇచ్చారు. క్లౌడ్ బరస్ట్ వల్లే ఈ విపత్తు సంభవించిందని... మేఘాలు కిందకు వచ్చి బరస్ట్ కావడంతోనే చెట్లు నేలకూలాయని తెలిపారు. 3 కిలోమీటర్ల పొడవు, 2 కిలో మీటర్ల వెడల్పులో 204 హెక్టార్లలో 50వేల చెట్లు కూలాయన్నారు. క్లౌడ్ బరస్ట్ ఎందుకు జరిగిందో తెలుసుకోవాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తెలియజేశామన్నారు. కూలిన చెట్లను వారంలోగా డిపోలకు తరలిస్తామన్నారు. మేడారం అడవుల్లో చెట్ల వేళ్లు లోతుగా లేవని... అందుకే వందల ఎకరాల్లో అడవి ధ్వంసమైందని ప్రభుత్వానికి పంపిన నివేదికలో పీసీసీఎఫ్ పేర్కొన్నారు. కాగా.. ఆగస్టు 31న ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో సుమారు 50వేల చెట్లు నేలమట్టమైన విషయం తెలిసిందే. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో పెద్దఎత్తున గాలిదుమారం, సుడిగాలుల బీభత్సంతో మహావృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 1న పరిశీలనకు వెళ్లిన అధికారులు.. ఈ దృశ్యాలను చూసి, షాక్‌కు గురయ్యారు. అయితే.. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. "టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో వెళ్తాయి. కుప్పకూలిన చెట్లు కూడా ఒకవైపే పడి ఉన్నాయి. భారీ వృక్షాలు కూడా నేలకొరగడాన్ని బట్టి.. కనీసం గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులే దీనికి కారణమై ఉండొచ్చు" అని వివరించారు. అయితే 50 వేల చెట్లు ఒకేసారి నేలకొరగడంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై డీఎఫ్‌వో రాహుల్ జావేద్ నేతృత్వంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ(ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్సీ)తో కలిసి పరిశీలన జరుపుతోంది. మంగళవారం ఆయన.. సీసీఎఫ్ ప్రభాకర్‌తో కలిసి తాడ్వాయ్‌మేడారం అడవుల్లో నేలమట్టమైన చెట్లను పరిశీలించారు.






# అసలైన త్యాగం బాపూజీదే..



**మొదటిపేజీ తరువాయి**

సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్ లో ప్రారంభించిన ఐఐటీహెచ్ కి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు జీవో విడుదల చేయాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు.

**బీఆర్ఎస్ పెండింగ్ బకాయిలు సైతం విడుదల**

'తెలంగాణ విజ్ఞప్తికి కేంద్రం స్పందించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఈ ఏడాది నుంచే ఇనిస్టిట్యూట్ ఐఐటీహెచ్ మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించాం. విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. వచ్చే ఏడాది నుంచి ఐఐటీహెచ్ భవనం స్కిల్ యూనివర్సిటీలో ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఒక్కో విద్యార్థికి నెలకు రూ.2500 స్టైఫండ్ ఇస్తాం. చేనేత కార్మికుల కళ్లలో ఆనందం చూసేందుకు మేం రూ.290కోట్ల బకాయిలు విడుదల చేశాం. గత ప్రభుత్వంలో సినీ తారల తళుకు బెళుకులు తప్ప నేతన్నలకు ఏ ప్రయోజనం చేకూరలేదు. బీఆర్ఎస్ హయాంలో నేత కార్మికులకు బతుకమ్మ చీరల బకాయిలను చెల్లించకుండా ఆలస్యం చేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గత ఏడాది బతుకమ్మ చీరల బకాయిలు చెల్లించి.. రాజకీయాలకు అతీతంగా సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకున్నాం. తెలంగాణలో 63 లక్షల మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు ఉన్నారు. ఏడాదికి ఒక్కో సభ్యురాలికి 2 చీరల చొప్పున పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. నాణ్యతతో పాటు మంచి డిజైన్ తో ముందుకు రావాలని ఇదివరకే అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. చేనేత కార్మికులకు ఏడాదికి దాదాపు ఒక కోటి 30 లక్షల చీరల ఆర్డర్ ను ఇవ్వాలని భావిస్తున్నాం. సమాఖ్య సంఘాల ఎన్నికల నిర్వహణ విషయంలో కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. రూ.30 కోట్లున్న చేనేతన్నల రుణాలు మాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేస్తాం. రైతన్నతో పాటు నేతన్న కూడా మాకు అంతే ముఖ్యం. మీ సమస్యల పరిష్కారానికి మీ అన్నగా అందరికీ అండగా ఉంటా' అన్నారు.

# పేదల జోలికొస్తే ఊరుకోం

**మొదటిపేజీ తరువాయి**



వద్ద బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్‌లను కూలిస్తే సమర్థించిన. కానీ, పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదు. ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్

**- తొలిసారి డీజీపీ ర్యాంకు అధికారికి బాధ్యతలు**



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్ సీపీగా సీవీ ఆనంద్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి సారి డీజీపీ ర్యాంక్ అధికారికి హైదరాబాద్ సీపీ బాధ్యతలను అప్పగించింది. గతంలో ఏసీబీ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డిజిగా బాధ్యతలు అప్పజెప్పిన ప్రభుత్వం.. తాజాగా హైదరాబాద్ కమిషనర్‌గా సీవీ ఆనంద్‌నును నియమించింది. హైదరాబాద్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ నియమితులవడం ఇది రెండోసారి. 2021 డిసెంబరులో అదనపు డీజీపీ హోదాలో హైదరాబాద్ కమిషనర్‌గా నియమితులై రెండేళ్లు సీవీ ఆనంద్ పనిచేశారు. అప్పుడే డీజీపీగా పదోన్నతి పొంది గతేడాది డిసెంబరులో బదిలీపై ఏసీబీ డీజీగా వెళ్లారు. సీపీ హోదాలో పనిచేస్తూ ఏడీజీ హోదా నుండి డీజీ హోదా పొంది పని చేసిన వాళ్ళున్నారు. కానీ డీజీ హోదా పొందిన వారిని నియమించడం మాత్రం ఇదే మొదటిసారి. గతంలోనూ ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్‌పై తనదైన మార్క్ చూపించారు సీవీ ఆనంద్. ఏసీబీలోను సీవీ ఆనంద్ దూకుడు మామూలుగా లేదు. కేవలం 8 నెలల్లోనే 85 మంది ప్రభుత్వ ఉద్యోగులను ట్రాప్ చేసి పట్టించారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఇదే అధికం. ఇందులో ఎక్కువ కేసులు 32 రెవిన్యూవే కావడం విశేషం. 8 నెలల కాలంలో మొత్తం 109 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో 85 మది ప్రభుత్వ ఉద్యోగులు, 24 మంది ప్రయివేటు వ్యక్తులు ఉన్నారు. మరో 103 కేసులకు సంబంధించి దర్యాప్తు పూర్తి చేసి 280 మంది అక్రమార్కులపై ప్రభుత్వానికి నివేదిక అందించారు. ప్రస్తుత డీజీపీ కంటే సీనియర్ సీవీ ఆనంద్ సీనియర్. సీవీ ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన వారు కాగా, జితేందర్ 1992 బ్యాచ్‌కి చెందినవారు. ప్రస్తుత సీపీ కె శ్రీనివాస రెడ్డిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా బదిలీ చేసింది. 2023 శాసనసభ ఎన్నికల వరకు హైదరాబాద్ సీపీగా పనిచేసిన సీవీ ఆనంద్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్‌గా బదిలీ అయ్యారు.



# కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

**మొదటిపేజీ తరువాయి**

అప్పు పెట్టి తమ చేతిలో రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. "నాయకులకు.. కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం మనదే మరింతగా కష్టపడి పని చేయండి" అంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని.. పార్టీని.. సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు. కాగా... సోమవారం ఉదయం కాంగ్రెస్ నేత మైనంపల్లి ఇంటికి టీపీసీసీ చీఫ్ వెళ్లారు. ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల వ్యాన్‌లను టీపీసీసీ చీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులను మైనంపల్లి పంపిణీ చేయనున్నారు. 50లక్షల రూపాయల విలువ చేసే సరుకులను ఖమ్మంకు పంపించారు. ఈ క్రమంలో మైనంపల్లి నివాసంలో జెండా ఊపి సరుకుల వ్యాన్‌లను మహేష్ కుమార్ ఖమ్మంకు పంపారు. 25 కేజీల బియ్యం బ్యాగ్‌తో పాటు 11 రకాల సరుకులను వెయ్యి కుటుంబాలకు పంపిణీ చేయనన్నారు.



# హైడ్రా కేసులపై కోర్టుకు ఉద్యోగులు

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ అధికారులపై.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి ఫిర్యాదు చేశారు. పలు చోట్ల అక్రమ నిర్మాణాల కూల్చివేతల సందర్భంగా అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో 'హైడ్రా' ఫిర్యాదు మేరకు సైబారాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు.. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు చేపట్టారు. వారిపై కేసులు నమోదు చేశారు. దీంతో ఆ ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్‌ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్ కోసం న్యాయస్థానంలో దరఖాస్తు చేశారు. అయితే, వారికి బెయిల్ ఇవ్వొద్దంటూ ఆర్థిక విభాగం పోలీసులు కోర్టును కోరారు.

**హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన**

నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో చేపడుతున్న కొత్త నిర్మాణాలను మాత్రమే కూల్చేస్తున్నట్లు తెలిపారు. అయితే, ఇంతకు ముందే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన వాటిని కూల్చివేయడం లేదన్నారు. ముఖ్యంగా నివాస కట్టడాలను కూల్చమని.. నోటీసులు మాత్రమే ఇచ్చామని వెల్లడించారు. కొత్త అపార్ట్‌మెంట్స్, ఇళ్లు, ప్లాట్స్, భూమి కొనుగోలు చేసే సమయంలో అది నిబంధనల మేరకే ఉన్నాయో లేదో చెక్ చేసుకొని కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. గతంలో నోటీసులు ఇచ్చిన అక్రమ కట్టడాలనే మొదటగా హైడ్రా కూల్చివేస్తోందని స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్న నివాస కట్టడాలను, ఇప్పటికే నివాసం ఉంటున్న భవనాల జోలికి హైడ్రా వెళ్లడం లేదన్నారు. అయితే ఇలాంటి స్థలాల్లో ఇళ్లు గానీ, స్థలాలు గానీ కొనుగోలు చేయవద్దని వివరించారు. రంగనాథ్ ప్రకటనతో ఇప్పటికే ఇళ్ల నిర్మాణం పూర్తై, అందులో నివాసం ఉంటున్న యజమానులకు భారీ ఊరట కలిగింది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని రద్దు చెయ్యాలి

**మొదటిపేజీ తరువాయి**

కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడ్తోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. "మావోయిస్టులు ఏమైనా రాక్షసులా? నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష?" అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

# పీఏసీ చైర్మన్ గా ఆరికెపూడి గాంధీ

**మొదటిపేజీ తరువాయి**

కె.శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. శాసన సభ ఏర్పాటు చేసిన మూడు కమిటీల్లో ఒక్కోదాంట్లో 12 మంది చొప్పున సభ్యులను నియమించింది.

అయితే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందులోనూ.. పీఏసీ పదవి అరికెపూడి గాంధీకి ఇవ్వటంపై హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఏసీ చైర్మన్ పదవి అరికపూడి గాంధీకి ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. పీఏసీ బాధ్యతలు ప్రతిపక్ష నాయకులకు ఇస్తారని గుర్తు చేసిన హరీష్ రావు.. ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన అరికపూడికి ఆ పదవిని కట్టబెట్టడమేంటని హరీష్ రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే.. ఈ పీఏసీ పదవి కోసం.. బీఆర్ఎస్ పార్టీ నుంచి హరీష్ రావుతో పాటు వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేశారు.



**పీఏసీ చైర్మన్ నియామకంపై హరీష్ రావు అభ్యంతరం..**

ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పీఏసీ చైర్మన్ బాధ్యతలను అప్పటి ప్రభుత్వానికి ప్రతిపక్షంగా ఉన్న ఎంఐఎం ఎమ్మెల్యేకు ఇవ్వటం గమనార్హం. కమిటీలు ఏర్పాటు చేసే సమయానికి కాంగ్రెస్ కంటే.. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు ఎంఐఎం నుంచే ఉండటంతో.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. మరి.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పీఏసీ విషయంలో ఏ ప్రాతిపధికన నిర్ణయం తీసుకున్నది అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
మంగళవారం,
10.09.2024
హైదరాబాద్





## కాళోజి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- **మున్సిపల్ చైర్పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్**

**సూర్యాపేట, విశాల భారతి** ప్రజా కవి, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు తెలంగాణ సమాజం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. కాళోజి నారాయణరావు 110వ జయంతి సందర్భంగా సోమవారం సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. నా గొడవ అంటూ రచనలు చేసి ప్రశ్నించాలని ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ సమాజానికి గొప్ప సందేశం ఇచ్చిన కవి కాళోజి అన్నారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని కవిత రూపంలో ప్రశ్నించి ప్రతి ఒక్కరు చైతన్యాన్ని నింపారన్నారు. తెలంగాణ వ్యతిరేకులను తెలంగాణ ఎందుకు వద్దంటున్నారో చెప్పాలంటూ తన కవితల ద్వారా ప్రశ్నించారన్నారు. కాళోజి నారాయణరావు కృషిని గుర్తించిన నాటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవం గా ప్రకటించినదాని అన్నారు. కాళోజి నారాయణరావును తెలంగాణ సమాజం కోల్పోవడం తీరని లోటని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, మున్సిపల్ కౌన్సిలర్లు తాహేర్ పాషా, తహీర్ తదితరులున్నారు.

## సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- **ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి**
- **జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్**



**దేవరుప్పుల విశాల భారతి** సేవాలాల్ సేన దేవరుప్పుల మండల కమిటి ఆధ్వర్యంలో ధారావత్ తండాలో సేవాలాల్ సేన మండల అధ్యక్షులు కొనసోత్ బిక్కు నాయక్ ధరావత్ స్వామి నాయక్ సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సేవలాల్ సేన జనగామ జిల్లా ధరావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని సేవాలాల్ సేన సైనికులకు,అనుబంధ సంఘ నాయకులకు, మేధావులకు పిలుపు ఇవ్వడం జరిగింది. బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జిఓ నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలినీ అలాగే నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన డీలర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కున్సోత్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గేమ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు వాంకుడోత్ దేవునాయక్ నాయక్ ,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు దరావత్ రవీందర్ నాయక్ తదితరులు బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడ అన్వేష్ నాయక్ దేవు నాయక్ బిచ్చ నాయక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రమేష్ బాబుకు ఘన సన్మానం

**కల్వకుర్తి, విశాల భారతి** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త వారోత్సవాల ముగింపును పురస్కరించుకొని సోమవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు ను ఘనంగా సత్కరించారు. కల్వకుర్తిలోని ఆయన స్వగృహంలో కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి పెన్నును బహుకరించారు. ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు మాట్లాడుతూ.. సామాజిక సేవలో వాసవి క్లబ్స్ పాత్ర అమూల్యమైనది ఉన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించిన సంస్థ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా బాధ్యులు శివ జగదీశ్వర్, ఇరివెంటి రమేష్, కల్మిచర్ల గోపాల్, క్లబ్ అధ్యక్షుడు చిదిరె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, క్లబ్ ప్రధాన కార్యదర్శి కల్వ ఆంజనేయులు, కోశాధికారి దుగ్గి అశోక్, జోన్ చైర్మన్ కూన సంతోష్, పూర్వాధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ఉపాధ్యక్షులు కొండూరు కృష్ణయ్య, నరసింహులు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు అండగా సహకారాన్ని అందించండి

**సూర్యాపేట, విశాల భారతి** వారం రోజుల నుండి తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన భాధిత కుటుంబాలకు అండగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పిలుపునిచ్చారు. సోమవారం ఇమాంపేట హెచ్పి సిఎల్ కంపెనీ కార్మికుల నుండీ సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎం. రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు లతో కలిసి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని ఖమ్మం, విజయవాడ ప్రాంతాలు వరదలతో ఆస్తి, ప్రాణ నష్టం భారీగా జరిగిందని, బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని సీఐటీయూ రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపుల్లో బాగంగా ఇమామ్ పేట్ హెచ్ పిసి ఎల్ కంపెనీ కార్మికుల నుండీ విరాళాలు సేకరిస్తున్నామని తెలిపారు. ఎన్నో ఏండ్ల తరబడి చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణకు గురై అతి భారీ వర్షాలు వచ్చినప్పుడు వరదలతో పట్టణాలు, గ్రామాలకు గ్రామాలు ముంపుకు గురైతు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని, ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని, ప్రతి కుటుంభానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించాలని కోరారు. అలాగే సూర్యాపేట పట్టణంలోని సుధాకర్ పివిసీ కంపెనీ నుండీ వరద నీరుతో సుందరయ్య నగర్ లో పేదల ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం. రాంబాబు, నెమ్మాది వీరబాబు, మల్సూర్, మంగయ్య, ఖాజా, వేంకన్న, తదితరులు పాల్గొన్నారు.





## జన హృదయ నేతకు "జన్మదిన శుభాకాంక్షలు"

- **ఘనంగా మాజీ సర్పంచ్ రాజు నాయక్ జన్మదిన వేడుకలు**
- **పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ సోమవారం జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , ముఖ్య నాయకులు నందీశ్వర మహాక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన నివాసంలో కేక్‌ను కట్ చేశారు. యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ.. రాజు నాయక్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జనహృదయ నేత ఇలాంటి పుట్టిరోజు వేడుకలను నిండు నూరేళ్లు జరుపుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. యాచారం మండలానికి ఎంపీపీ , నందివనపర్తి గ్రామానికి సర్పంచ్ , ఎంపీటీసీ గా బాధ్యతలు చేపట్టడం ద్వారా తెలుస్తుంది ఆయనకు జనాదరణ ఎలా ఉంది అనేదనీ , ఆయనలాంటి నిరంతర ప్రజాసేవకుడు ప్రతి నియోజకవర్గంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ , కందికంటి రామదాస్ , కొంగరి భిక్షపతి, మూలి రాజు , రామ్ చంద్రి , కొండాపురం బాలరాజు, రాకేష్, యంజాల రాములు, వెంకటేష్, బుగ్గరాములు , తదితరులు పాల్గొన్నారు.



## వరదలతో మునుగుతున్నాం

- **సమస్యను పరిష్కరించండి**
- **ప్రజావాణిలో కమిషనర్ ను కోరిన విష్ణుపురి కాలనీవాసులు**

**మేడిపల్లి, విశాలభారతి:** వర్షం పడిందంటే భయం భయంగా ఉందని... ఎక్కడ వరద వచ్చి ఇల్లు మునుకకు గురవుతాయని ఆందోళన చెందుతున్నామని సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు విష్ణుపురి కాలనీవాసులు. తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని భారీ సంఖ్యలో మహిళలు, కాలనీవాసులు కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకొని కమిషనర్ ను కలిశారు. వరద వస్తే వారం నుంచి పది రోజుల వరకు ఇండ్లలోకి వెళ్లలేని పరిస్థితి నెలకొందని... వర్షాలు తగ్గి వరదలు ఆగినా కూడా పరిసర ప్రాంతాలు దారుణంగా ఉంటాయని అన్నారు. కనీసం బురదను తొలగించడం కానీ బ్లీచింగ్ పౌడర్ చల్లడం కానీ ఇంతవరకు చేయలేదని.. మున్సిపల్ సిబ్బంది దారుణంగా ఉన్నారని వాపోయారు. వరద వచ్చిన తర్వాత ఇల్లు మునుకకు గురవడం ఒకవైపు అయితే వరద కారణంగా మురుగునీరుతో డ్రైనేజ్ సమస్య ఏర్పడి దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు విపరీతంగా చేరుతున్నాయని రోగాల బారిన పడుతున్నామని కాలనీవాసులు కమిషనర్ కు తెలియజేశారు.

చిన్న చినుకుకే విష్ణుపురి కాలనీ జలమయం అవుతున్నాయని, పై కాలనీ నుంచి వచ్చే వరద నీరు శాశ్వత డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా మళ్లించాలని.. కాలనీకి వరద నీరు రాకుండా చూడాలని విష్ణుపురి కాలనీ మహిళలు కోరారు.

**డిప్యూటీ మేయర్ కు సమస్యలు వివరించిన కాలనీవాసులు**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయం వద్ద డిప్యూటీ మేయర్ ను కలిసిన విష్ణుపురి కాలనీవాసులు వరద నీరు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ను కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణుపురి కాలనీ అధ్యక్షులు ఎల్ అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి రాంపల్లి గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ నూతన కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడికి ఘన సన్మానం

- **చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జి పామేన భీమ్ భరత్.**

**విశాలభారతి, చేవెళ్ల:** టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన బీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తనపై కాంగ్రెస్ పార్టీ నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు వీరితో పాటు చేవెళ్ళ నియోజకవర్గం లోని శంకర్ పల్లీ షాబాద్ నవాబ్ పెట్ మొయినాబాద్ చేవెళ్ళ మండలంలో నీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రామ బాణానికి కార్పొరేటర్ సింధు పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి** భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీలో గల కాన్యక పరమేశ్వరి ఆలయం లో "రామ బాణము" కు కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పూజలు చేశారు.ఈ రామ బాణము అయోధ్య నివాసి చల్లా శ్రీనివాస శాస్త్రి గారు రామేశ్వరం నుండి అయోధ్య వరకు పాదయాత్రగా తీసుకు వెళుతూ ఊరు వాడలలో భక్తుల దర్శనార్థమై వీలున్న ప్రదేశాల్లో ఉంచుతున్నారు. దానిలో భాగంగా ఆ వెండి కోదండము, బాణం డివిజన్ లోగల కన్యకా పరమేశ్వరి ఆలయం లో భక్తుల దర్శనార్థం తీసుకొని రావడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రిని కార్పొరేటర్ అభినందించారు. భక్తులందరూ ఈ పవిత్ర అవకాశాన్ని వినియోగించుకోవాలని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి కోరారు.

## కొండచిలువ కలకలం

- **కుర్మిద్ద గ్రామానికి చెందిన రైతు పొలంలో కొండచిలువ ప్రత్యక్షం**
- **భయంతో పరుగులు తీసిన రైతులు**



**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో పెద్ద చెరువు సమీపంలోని గోపిరెడ్డి కిషన్ రెడ్డి, వ్యవసాయ పొలంలో సోమవారం 15 ఫీట్ల కొండచిలువ కలకలం రేపింది. కొండచిలువ కనపడటంతో రైతులు భయాందోళనకు గురై పరుగులు తీశారు. అనంతరం రైతులు గ్రామస్థులకు విషయం ఫోన్ ల ద్వారా చెరవేయడంతో చాకచక్యంగా రైతులు గ్రామస్థుల సాయంతో చక చక్యంగా వ్యవహరించి కొండ చిలువను కట్టెల సహాయంతో దూరంగా అటవీ ప్రాంతంలో వదిలి వేయడంతో రైతులు , స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు...



## ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

- **ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేశుడి ఉత్సవాలు జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు పేర్కొన్నారు. సోమవారం యాచారం మండలంలోని కిషన్ పల్లి గ్రామంలో వినాయక మండపాలని ఏసిపి సందర్శించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని మండప నిర్వాహకులను కోరారు. ఉత్సవాల నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణకు తమ తరపున పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యాచారం సిఐ శంకర్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ ఏనుక శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ , నాయకుడు పాల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలకొండ పర్వతాలు, తోకల వెంకటయ్య,ఆజ్జిల పురం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

- **ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి, విశాల భారతి** బెల్లంపల్లి బ్రహ్మకుమారీస్ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో నషా ముక్త్ భారత్ అభియాన్, కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, గడ్డం వినోద్, ఈశ్వరీయ జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ కరీంనగర్ జోన్ ఇంచార్జి బ్రహ్మకుమారీ మనీషా మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా, డ్రగ్స్ బారిన పడకుండా కౌన్సిలింగ్, చిత్ర ప్రదర్శిని ద్వారా మార్గదర్శనం ఉంటుందని, తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని పాలిటెక్నిక్, బ్రాంచి బజార్ ఏరియా హై స్కూల్, సెయింట్ ఆంటోనీ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర గురుకుల పాఠశాలలో హై స్కూల్ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఉంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, వన్ టౌన్ సీఐ దేవయ్య, త్రీ టౌన్ ఎస్ ఐ పాల్గొన్నారు. పాల్గొన్న వారికి శాఖ నిర్వాహకులు బికె పద్మ, కైవల్యలు కృతజ్ఞతలు తెలియ చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




**సూర్యాపేట, విశాల భారతి** కాళోజీ నారాయణరావు జన్మదినంను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ భాషా దినోత్సవంను ఇమాంపేట ఆదర్శ పాఠశాల తెలుగు డిపార్ట్మెంట్, పాఠశాల ఎన్.ఎస్.ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ తెలుగు మాండలికం ప్రపంచ ప్రసిద్ధిగాంచిందని వినసొంపుగా, అర్థవంతంగా, సులభంగా, సరళంగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ భాషని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ తెలుగు భాష కోసం కాలోజి నారాయణరావు చేసినటువంటి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు డిపార్ట్మెంట్ నుండి వెంకటేశ్వర్లు, కవిత, గౌతమి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ చంద్రబాబు, రియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఉద్యమకారులకు గుర్తింపు

▶ ఓయూ జెఏసి నేత ఇప్ప పృథ్వి రెడ్డి

**దేవరుప్పుల విశాల భారతి** తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలిగా ఎన్నికయిన బాలలక్ష్మిని ఓయూజేఏసీ నేత ఇప్ప పృథ్వి సోమవారం ఖైరతాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు గుర్తింపు ఉంటుందనడానికి బాలలక్ష్మి బీసీ కమిషన్ సభ్యురాలిగా ఎన్నికవడమే నిదర్శనం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో బాలలక్ష్మి పాత్ర అనిర్వచనీయమన్నారు. కేవలం తెలంగాణ ఉద్యమమే కాక అనేక సామజిక ఉద్యమాల్లో బాలలక్ష్మి పాత్ర ఉందన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని గత ప్రభుత్వానికి అనుగుణంగా అనుచరులుగా, ఉన్న వారికి మాత్రమే పదవులు దక్కాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీలు తప్పక అమలు అవుతాయన అన్నారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల మండలం నుండి యువజన నాయకులు కరికే విజయ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.



# తాగిన మత్తులో వాగులో పడి వ్యక్తి మృతి

**మందమరి విశాల భారతి** ఉగాది శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా తాగుడికి బానిసై తాగిన మత్తులో అప్పుడప్పుడు కింద పడిపోయేవాడు. అదేవిధంగా అతను పాలవాగు దగ్గర్లో గల మైసమ్మ ఆలయాన్ని శుభ్రం చేస్తూ, అప్పుడప్పుడు అక్కడే ఉండేవాడు. ఆదివారం మధ్యాహ్నం పూట ఇంటి నుండి ఎటో వెళ్లిపోయాడు. సోమవారం ఉదయం వరకు తన భర్త ఇంటికి రాకపోవడంతో, ఎప్పుడు ఉండే ప్రదేశమైనా మైసమ్మ గుడి దగ్గరికి వెళ్లి చూడగా గుడి పక్కన తన భర్త చెప్పులు, గొడుగు కనిపించాయి. తన భర్త తాగిన మత్తులో ప్రమాదవశాత్తు వాగులో పడి చనిపోయినట్లు గుర్తించి, వాహనదారుల సహాయంతో డయల్ 100 కి కాల్ చేసి వివరాలు వెల్లడించింది. పోలీసులు అట్టి ప్రదేశానికి చేరుకుని, సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు

**వనపర్తి, విశాల భారతి::** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులపై పోలీస్ అధికారులు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించే దిశగా చూడాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశించారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 8 ఫిర్యాదుదారులు అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ల ఎస్ఐ ,సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని తెలుసుకోవడంతో పాటుగా పరిష్కారానికి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా పరిష్కారం జరుగుతుందని ఫిర్యాదుర్లకు భరోసా కల్పించారు.



# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

▶ సీఐ శ్రీనివాస్ నాయక్

**నూతనకల్, విశాలభారతి:** మండల పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ శాఖల అధికారులు హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండల పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన శాంతి సంఘం సమావేశంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై, పాటించవలసిన నియమ నిబంధనాలపై దిశనిర్దేశం చేసిన సీఐ శ్రీనువాస్ నాయక్. సోమవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన శాంతి సంఘ సమావేశంలో సిఐ మాట్లాడుతూ పోలీసు వారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయాన్నారు. మండపాల పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలని, వాటి వలన ఏ చిన్న సంఘటన జరిగినా గుర్తించవచ్చన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారితో పాటుగా నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని, షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇట్టి సమావేశంలో ఎస్సై మహేంద్రనాథ్, ఎంపీవో శశికళ, ఆర్ఐ ప్రసాద్, పోలీస్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, మండపాల నిర్వహకులు, తదితరులు ఉన్నారు.

# వర్షా కాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

▶ వైద్యురాలు దుర్గా భవాని

**పినపాక, విశాలభారతి:** మండల పరిధిలోని చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాలలో ప్రాథమిక వైద్యురాలు దుర్గాభవాని ఆద్వర్యం లో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం అని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని అన్నారు. విష జ్వరాల లక్షణాలు ఉన్న వారిని పరీక్షించి రక్త నమూనాలను సేకరించి రక్త పరీక్షలు చేశారు. ఉచిత మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల, పరిశుభ్రత లోపం వల్ల నీరు నిలిచి అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అప్పుడప్పుడు ప్రాణాంతకమైన వ్యాధులు కూడా వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అందుకే వర్షాకాలంలో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం, దోమల వల్ల మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి జబ్బులు ఎక్కువగా వస్తాయని వీటి బారిన పడకుండా చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆహార విషయంలో ప్రతిరోజు మరిగించి చల్లార్చిన నీళ్లు తాగటం, తాజా ఆకుకూరలు, కాయగూరలు, పండ్లు ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా ఆరోగ్యంగా ఉండొచు అని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.





# కాళోజీ ఉద్యమ స్ఫూర్తి అనిర్వచనీయం

▶ ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

**కరకగూడెం, విశాలభారతి:** అన్యాయాన్ని ఎదిరించే వాడే నాకు ఆరాధ్యుడు అని ఉద్యమమే ఊపిరిగా జీవించిన మహనీయుడు, కవి కాళోజీ నారాయణ రావు తాహసిల్దార్ నాగ ప్రసాద్ అన్నారు. మండలంలో గల తాహసిల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కాళోజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కవిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర సమరయోధుడిగా కాళోజీ పని చేశారనిఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. భారతదేశ అత్యున్నత పద్మ విభూషణ్ పురస్కారాన్ని పొందారన్నారు. కొందరు మరణించినా ప్రజల మనస్సులో ఎల్లప్పుడూ జీవించే వారు కొందరే ఉంటారని, అందులో కాళోజీ నారాయణ రావు ఒకరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగప్రసాద్ , ధరణి ఆపరేటర్ అఖిల్ జూనియర్ అసిస్టెంట్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ అవార్డు అందుకున్న అనంతగిరి మండల వాసి

**అనంతగిరి, విశాలభారతి:** యసంతాపురం ఆవాసం తెల్లబండతండ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భూక్యా సాగర్ " పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు" ను అందుకున్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబరు 5 పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్స్ పెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం గుంటూరులోని కెన్నెడి నెక్స్ట జనరేషన్ ఇంటర్నేషనల్ స్కూల్ ల్లో జరిగిన " పాన్ ఇండియా ఐకానిక్ టీచర్ అవార్డు" గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భూక్యా సాగర్ గుంటూరు లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కేఎస్ లక్షణరావు , గుంటూరు పడమర ఎమ్మెల్యే గల్లా మాధవి చేతులమీదుగా అందుకున్నారు. ఇతను సూర్యాపేటలో గల స్థానిక విద్యాభారతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్ లో ఆంగ్ల ఉపాధ్యాయునిగా చేస్తున్నారు. ఈ విద్యాసంవత్సరంలో దేశవ్యాప్తంగా ప్రయివేటు పాఠశాలలో, కళాశాలలో బోధిస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులకు ఈ అవార్డును ప్రదానం చేశారు.



# ఎంపిని కలిసిన నియోజకవర్గ నాయకులు

**ఆమనగల్లు విశాలభారతి :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవిని సోమవారం డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, ఆమనగల్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేసులు మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి పుష్పకర్షం అందచేశారు. ఆమనగల్లు ,కడ్తాల్ ,మాడుగుల, తలకొండపల్లి మండలాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వపరంగా నిధులు అందించాలని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ,108 అంబులెన్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల , బస్టాండ్ ఏర్పాటు చేయాలని వినపత్రంలో కోరారు. అదేవిధంగా ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల కృష్ణ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు చేరుకుంటల మరమ్మతులకు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని తెలిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు శ్రీనివాస్ రెడ్డి, నరసింహ తెలిపారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

▶ న్యాయవాదులతో ఎమ్మెల్యే అత్యవసర సమావేశం

▶ ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి

**వనపర్తి, విశాల భారతి::** విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే న్యాయవాదులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ సమావేశం మందిరంలో చర్చలు జరిపారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై సమావేశంలో మాట్లాడారు. అనంతరం కోర్టు ఆవరణంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి న్యాయవాదులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మెంబర్ మోహన్ యాదవ్ తో పాటు బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ

▶ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

**వనపర్తి, విశాల భారతి::** ప్రైవేటు పాఠశాలల కన్నా నాణ్యమైన విద్య ప్రభుత్వం కల్పిస్తుందని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లో చదువుతున్న విద్యార్థులకు దుస్తులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారో మహానాయకుడు అని అన్నారు. లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యసాధన కోసం పాటుపడుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చిన్నారులకు సూచించారు. స్కూల్ ఆవరణంలో పారిశుద్ధ్యం సంబంధించిన అంశాలను స్కూల్ హెడ్మాస్టర్ ను అడిగి తెలుసుకున్నారు. పర్సనల్ పరిశుభ్రత మనందరి బాధ్యతగా తీసుకొని నడుచుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతనాటి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , పాఠశాల ఉపాధ్యాయులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రిలో సౌకర్యాలు కల్పించాలని వినతి

**నడిగూడెం, విశాలభారతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసిన తర్వాత పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించలేదని వెంటనే సౌకర్యాలు కల్పించి ప్రజలకు వైద్యం అందుబాటులో కి తీసుకురావాలని బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ నాయకులు అనంతుల ఆంజనేయులు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులతో కలసి ఆసుపత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో పూర్తిస్థాయి సిబ్బంది నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కోరారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆసుపత్రి సూపరిండెంట్ విద్యాసాగర్ కు అందించారు. అనంతరం నడిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి కాసాని సతీష్ తండ్రి నాగేశ్వరరావు మృతి చెందటం పట్ల వారి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు బోల్లం శ్రీను , దాసరి శ్రీను , జెలీల్ ,మాజీ సర్పంచ్ యాతకుల వీరాస్వామి,పుట్ట సీతయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు బొనగిరి ఉపేందర్ ,పోలంపెళ్ళి వెంకటేశ్వర్లు, కాసాని ఉపేందర్ ,గురవయ్య ,గురుస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు సకాలంలో ఇవ్వాలి

**వనపర్తి, విశాల భారతి::** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వ్యాపారవేత్తలకు అవసరమైన అనుమతులను టి.జి. ఐపాస్ ద్వారా త్వరగా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ఇన్చార్జి మేనేజర్ రఘునాథ్ వివరిస్తూ జిల్లాలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు 22 దరఖాస్తులు వచ్చాయని వాటి స్థాపనకు అవసరమైన అనుమతులు వివిధ శాఖల ద్వారా 14 రోజుల్లో టి.జి. ఐ పాస్ ద్వారా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. పరిశ్రమల అనుమతులకు ఆయా శాఖల బాధ్యతలను గుర్తు చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, మైన్స్, గ్రౌండ్ వాటర్, రెవెన్యూ, ఇరిగేషన్ తదితర శాఖలకు సంబంధించిన



అనుమతులు సకాలంలో ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆయా సంక్షేమ శాఖల ద్వారా స్వయం ఉపాధికి రుణాలు పొంది సబ్సిడీ పొందుటకు అర్హులైన 20 మంది లబ్ధిదారులకు టి ప్రైడ్ ద్వారా సబ్సిడీ విడుదల చేస్తూ కమిటీ ఆమోదం తెలిపింది. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, అదన కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిఎం ఇండస్ట్రీస్ ఇన్చార్జి అధికారి రఘునాథ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**నడిగూడెం, విశాలభారతి:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ పూలమాల లేచి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కలం గొప్పదనాన్ని చాటిచెప్పిన యోధుడు కాళోజి

- మిట్టగూడెం కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్

**మణుగూరు, విశాలభారతి:** ఒక్క సిరా చొక్కా లక్ష మెదళ్లకు కదిలికనీ, కలం అక్షరం గొప్పదనాన్ని ప్రజలకు చాటిచెప్పిన గొప్ప యోధుడు కాళోజి నారాయణ రావు అని మిట్ట గూడెం గురుకులం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న ఆకోజ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మణుగూరులోని మిట్టగూడెం గురుకులం డిగ్రీ కళాశాలలో కాలోజీ నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశైలి పుట్టక చావులే కాకుండా బతుకంతా తెలంగాణ కొరకు పాటుపడిన మహనీయుడు కాళోజి నారాయణరావు అని, నిజాం దమన నీతికి నిరంకుశత్వానికి అరాచక పాలనకు వ్యతిరేకంగా అతను తన కలంను ఎత్తాడని అన్నారు. కాళోజి నారాయణరావు స్వతంత్ర పోరాటాలను తెలంగాణ అస్తిత్వాన్ని కి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రాంతం ప్రతి గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు అనే ఆశయాన్ని తెలియపరుస్తూ పుస్తకము యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవి, అధ్యాపకేతర, మరియు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కన్నీరే మిగిలింది.. అధిక వర్షా లతో అపార నష్టం

- చేతికి వచ్చిన పంట నీటిపాలు

**ఆమనగల్లు, విశాలభారతి ::** గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరు గాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలో ప్రకృతి కన్నెర్రతో పంటలు పూర్తిగా తడిచి అప్పులు మిగిలాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అపారంగా నష్టపోయిన తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం అని వాపోతున్నారు. గత సంవత్సరంలో భారీ వర్షం కురిసిందని అంతకు రెట్టింపు ప్రస్తుతం కురవడంతో వాగులు, వంకలు ఏరులై పారి చెరువులు కుంటలు పూర్తిగా నిండి అలుగులు పారుతున్నాయి. వర్షాలు సకాలంలో పడి మెట్ట పంటలు సాగు కు అనుకూలంగా ఉండటంతో రైతులు అప్పులు చేసి పెద్ద సంఖ్యలో పత్తి,వరి, మొక్క జొన్న పంటలు అధికంగా సాగు చేశారు. ఈ నేపథ్యంలో పత్తి తీసే సమయం, వరి కోత దశలో భారీ వర్షాలు కురిసి వేసిన పంటలన్నీ నీటిలో మునిగిపోయాయి. వరి నేలకొరిగింది. పనలు నీట మునిగి ఉండడంతో మొలకెత్తుతున్నాయి. పత్తిదీ అదే పరిస్థితి. పూలు తడిచి మొలకెత్తాయి. అధిక వర్షం రైతులకు నష్టాన్ని మిగిల్చింది. ప్రభుత్వం వెంటనే నష్ట పరి హారం అందించి ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఇప్పటి పంటకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు అందించాలని కోరుతున్నారు.



## కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలి

**తొర్రూరు, విశాలభారతి:** తన కవిత్వంతో స్వరాష్ట్ర ఆకాంక్షను తెలంగాణ ప్రజల్లో రగిలించిన ప్రజా కవి కాళోజి నారాయణరావును ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని హరిపిరాల హై స్కూల్ హెచ్ఎం బి, వెంకటేశ్వర్ రావు అన్నారు, సోమవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో వెలిగెత్తి చాటిన గొప్ప కవి కాళోజి అని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాలు తెలంగాణ ప్రజలు మరవరు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు చంద్ర ప్రకాష్, నారాయణ, ఉపాధ్యాయులు రవి, సుధాకరాచారి, మధుకర్, రాజేశ్వర్, కుమార్, సంపత్, శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా, మహేందర్, రాజు, నిమ్మల రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



## వేతనాల కోసం భగీరథ కార్మికుల ఆందోళన

- కళ్ళకు కంతలు కట్టి నిరసన చేపట్టిన మిషన్ భగీరథ కార్మికులు

**మణుగూరు, విశాలభారతి:** మండలంలోని మిట్ట గూడెం రథంగుట్టలో మిషన్ భగీరథ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పోచంపాడు కంపెనీ వారు 5 నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ పోచంపాడు కంపెనీలో పని చేస్తున్న 40 ఎం.ఎల్.డి కార్మికులు ఐదు నెలలు గా జీతాలు రానిపక్షంలో సెప్టెంబర్ 3 నుండి నిరసనలు భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో 8 రోజు కళ్ళకు కంతలు కట్టుకొని ప్రదర్శన చేసారు, అధికారులు చొరవ చూపి జీతాలు ఇప్పించాలని, లేని పక్షంలో నీటిని నిలిపివేసి విధులు బహిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మొత్తం కూడా మిషన్ భగీరథ నీరు నిలుపుదల అవుతాయని ప్రజలు చాలా ఇబ్బందికి గురికావాల్సి వస్తుందని సిఐటియు నాయకులు మిషన్ భగీరథ కార్మికులు ప్రభుత్వ అధికారులను కాంట్రాక్టులను హెచ్చరించారు.



## గుంతల రోడ్లను తక్షణమే మరమ్మతులు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని చిల్పకుంట్ల సంగం రహదారి గుంతల మయంగా బురద తోటి కొట్టుమిట్టాడుతుందని, రోడ్డుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రోడ్డు శిథిల వ్యవస్థలకు చేరిన సందర్భంగా రాత్రివేళ ద్విచక్ర వాహనాలు ఆటోలు ప్రమాదానికి గురి అవుతున్నాయని , గత పాలకులు శిలాఫలకాలు వేసి చేతులు దులుపుకున్నారని కానీ పని జరగలేదని విమర్శించారు. కొత్తగా వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అంటూ ప్రజల మౌలిక అవసరాలను కూడా తీర్చడం లేదని , స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ చొరవ తీసుకొని రోడ్డు మరమ్మతులను తక్షణమే చేయాలని కోరారు.

## ఆర్అండ్ బీ సార్లు ఒకసారి ఈ రోడ్డు వైపు చూడండి

- పాత రెడ్డిపాలెం గ్రామస్తుల ఆవేదన



**పినపాక, విశాలభారతి:** మండల వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడక్కడ రహదారులు అస్తవ్యస్తమయ్యాయి. ముఖ్యంగా పినపాక మండల పరిధిలోని పాత రెడ్డిపాలెం, గ్రామపంచాయతీ వెంకటరావుపేట, గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో నిర్మించిన కల్వర్టు బ్రిడ్జి వద్ద రహదారి పూర్తిగా దెబ్బతిని వాహనదారులు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అటువైపుగా పాఠశాల బస్సులు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డుపై గుంటలను పూడ్చాలని రైతులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు. చింతల బయ్యారం, వెంకటరావుపేట, సింగిరెడ్డిపల్లి వెళ్లాలంటే అనేకమంది రైతులు ఈ రహదారి గుండా అనే వెళ్తుంటారు. రాత్రి వేళలో గమనించకుండా వస్తే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కావున అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చాలని గ్రామస్తులు, రైతులు వేడుకుంటున్నారు.



## వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**వనపర్తి, విశాల భారతి:** వినాయక విగ్రహాల నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో నిమజ్జన ప్రక్రియ పై సమీక్ష నిర్వహించి బాధ్యతలు అప్పగించారు.వినాయక చవితి నుండి 5, 7,9,11వ రోజు నిమజ్జనం జరుగుతాయని, స్థానికంగా ఉన్న నల్ల చెరువు, రంగాపూర్ లో ఎక్కువగా నిమజ్జనం చేస్తారు కాబట్టి రెండు చోట్ల నిమజ్జనానికి కావల్సిన ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. రెండు భారీ క్రెన్లు, కొక్కే లు, విద్యుత్ సౌకర్యం, మైక్ సిస్టం, బారికేడింగ్ ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చూసుకోవాలని సూచించారు. 20 మంది గజ ఇతగాళ్లను పెట్టల్సిందిగా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. ఫైర్ ఇంజన్, లైవ్ జాకెట్, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఫైర్ ఆఫీసర్ ను ఆదేశించారు. వైద్య శాఖ ద్వారా 108 వాహనం, ప్రథమ చికిత్స ఏర్పాట్లు అందుబాటులో ఉండాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. విద్యుత్ దీపాలు, జనరేటర్ ఉండాలని సూచించారు. నిమజ్జనానికి మధ్యాహ్నం 12 గంటల నుండి విగ్రహాల తరలింపు ప్రారంభం అయ్యే విధంగా, శాంతి భద్రతల బాధ్యతలను పోలీస్ శాఖకు అప్పగించారు.నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా జరగాలని ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ గురుకులాల పట్ల వివక్ష

**వనపర్తి, విశాల భారతి** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ వ్యవహార శైలి రోజుకో తీరుల మలుపు తిరుగుతుంది. మొన్నటికి మొన్న కొన్ని ఏళ్ల పాటు పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులను తొలగించి పరిస్థితి చోటుచేసుకుంది. ఆ సమస్య సద్దుమణిగే లోపే రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు అద్దె భవనాలకు సంబంధించిన కిరాయిలను ఇవ్వకపోవడంతో అద్దె ఇచ్చిన భవనాల యజమానులు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నాగవరం శివారులో ఉన్న పెద్దమందడి సోషల్ వెల్ఫేర్ కళాశాలల భవనాలను తాళం వేశారు. భవనంలో ఉన్న విద్యార్థులు మినహాయిస్తూ అధ్యాపకులందరూ బయట ఉండాలని అద్దె యజమాని సూచించారు. ఈ మేరకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాల , డిగ్రీ కళాశాల లో పనిచేస్తున్న సిబ్బందిని మూడు గంటలపాటు బయటనే ఉండాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకు తొమ్మిది నెలలు కావస్తున్న 70 లక్షల వరకు అద్దె భవనాల కిరాయి పెండింగ్ లో ఉందని యాజమాని తెలిపారు.

**అద్దె కిరాయి పెండింగ్ ను ఎవరు పట్టించుకోవట్లేదు:**

అగ్రిమెంట్ నిబంధన ప్రకారం అద్దె బకాయి ఇవ్వాలని పలుమార్లు ఆర్ సి ఓ, జెడ్ సి ఓ, జిల్లా కలెక్టర్ పలువురిని ఆశ్రయించిన అద్దె బకాయి పెండింగ్లో ఉందని ఎవరు పట్టించుకోకపోవడంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాల డిగ్రీ కళాశాల గేట్లను తాళం వేయడం జరిగిందని అద్దె ఇచ్చిన యజమాని వెంగల్ రెడ్డి పేర్కొన్నారు. ఉదయం ఎన్ని గంటల నుంచి 11 గంటల వరకు గేట్లు తాళం వేయడం వల్లనే అధికారులు ముందుకొచ్చారని అన్నారు. ఆర్ సి ఓ, డి సి ఓ, జెడ్ సి ఓ ల నిర్మల తో మాట్లాడితే నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు గాని బకాయి ఉన్న అద్దె కిరాయి మాత్రం ఇవ్వట్లేదని తెలిపారు.



## ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలి

**శాలిగౌరారం,విశాలభారతి:** మాధవరం (కలాన్) గ్రామంలో త్రీ ఫేస్ లైన్ ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ ఏ డి ఎస్ సీ కరెంట్ ఆఫీస్ లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరుశురాం మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు దృష్టికి తీసుకువెళ్లగా సంబంధిత అధికారులతో మాట్లాడి ట్రాన్స్ఫార్మర్ ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అందులో భాగంగానే సోమవారం అధికారం కలిసి వినతి పత్రాన్ని అందజేయగా అధికారి సానుకూలంగా స్పందించారని ట్రాన్స్ఫార్మర్ త్వరలోనే ట్రాన్స్ఫార్మర్ మంజూరు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోటకూరి లక్ష్మయ్య, ఇంధనూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడికి వెన్నుదన్నుగా పీఆర్టీయూటీఎస్

- పీఆర్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ మిర్యాల సతీష్ రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:** ప్రతి ఉపాధ్యాయునికి పీఆర్టీయూటీఎస్ వెన్నుదన్నుగా ఉంటుందని జిల్లా పీఆర్టీయు ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి అన్నారు. మండల సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతూ పీఆర్టీయూటీఎస్ సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అతి త్వరలోనే ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ సాధించి ఎంఈవో, జేఎల్ తదితర పోస్టులలో ప్రమోషన్లు ఇస్తామన్నారు. దసరా కానుకగా రెండు డీఏలను విడుదల చేస్తూ మంచి ఫిట్మెంట్తో పీఆర్సీ సాధించడానికి ముందున్నామన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పీఆర్టీయూకు సంబంధించిన అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు జినుగ విప్లవ్ రెడ్డి,పులి ముత్తిలింగం, రాష్ట్ర బాధ్యులు లింగమూర్తి, జిల్లా బాధ్యులు శ్రీనివాస్, మండల నాయకులు రాజేందర్, సునీల్ కుమార్, రవీందర్,రంజాన్, రాంమ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నతుడు కాళోజి

**తొర్రూరు, విశాలభారతి:** ప్రజా కవి కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని తహసీల్దార్ వినోద్ కుమార్ అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగినా దానికి వ్యతిరేకంగా గొంతెత్తిన వ్యక్తి అని, జీవితాన్ని ప్రజల కోసం దారపోసిన మహోన్నతుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటారని అన్నారు. స్థానిక పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరసింగరావు కాళోజీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.



## అంగన్వాడీలో కేంద్రంలో పోషణ మాసం

**మరిపెడ, విశాలభారతి:** డోర్నకల్ మరిపెడ మండలం ఉమ్మడి అనేపురం అన్ని గ్రామ పంచాయతీల అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ ఉషారాణి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో మాసం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ కేంద్రాలలో గుడ్లు, పాలు, పిండి, సంబంధించింది పదార్థాలను ఏరోజు ఎవరికీ పంపిణీ చేయాలనేది సంబంధించిన పిల్లలు తల్లిదండ్రులకు నిష్టమైన రీతిలో తెలియజేశారు. సంబంధించిన పోషణ పదార్థాల గురించి పోషణ మాసం గురించి ప్రతి ఒక్క అంగన్వాడి గర్భిణి గర్భిణీతరులకు తెలియపరచాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ అంగన్వాడి టీచర్లు జ్యోతి, శిరీష, మల్లికాంబ, కవిత, పద్మ శ్రీలత, భద్రమ్మ, సరిత, ఏ ఎన్ ఎం కీర్తి పుష్ప, గ్రామ పెద్దలు తల్లిదండ్రులు దామెర్ల వీరన్న, వేపచేదుల శ్రీనివాస్, పటాన్ మార్చుల్, అనేపురం గ్రామ కార్యదర్శి రామోజీ, తంజర్ల బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ధర్పల్లి విశాల భారతి :** ధర్పల్లి మండలంలోని కొట్టల్ పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి లక్ష్మీ అనే మహిళకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన కొత్తపల్లి నర్సయ్య అనారోగ్యంతో 20 రోజుల క్రితం మరణించారు. ఆ సంఘటన నుండి వారు కోలుకోక ముందే వారి నివాసపు పూరి గుడిసె షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధం అయ్యింది. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశానుసారం ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ బాల్రాజ్, స్థానిక పార్టీ నాయకులతో కలిసి బాధిత మహిళను పరామర్శించి వారికి తక్షణ సాయం క్రింద 5000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇవ్వడం జరిగిందని ఆర్మూర్ చిన్న బాల్రాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, చిన్నా రెడ్డి, చెలిమెల శ్రీనివాస్, అరుగుల బాలయ్య,, కుమ్మరి గుండయ్య, రిక్క దినాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు



## కట్టం సాయి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

- మంత్రి సీతక్క కుమారుడు సూర్య

**పినపాక, విశాలభారతి:** కట్టం సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మంత్రి సీతక్క కుమారుడు సూర్య అన్నారు. సోమవారం పినపాక మండలం జానంపేట గ్రామంలో నిర్వహించిన దశదినకర్మలకు ఆయన హాజరయ్యారు. మంత్రి సీతక్క సైతం కుటుంబ సభ్యులను చరవాణి ద్వారా పరామర్శించారు. కట్టం సాయి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కట్టం సాయి కుటుంబ సభ్యులకు పినపాక ఎంపీటీ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు 30 వేల రూపాయల ఆర్థిక సహాయంను మంత్రి సీతక్క కుమారుడు సూర్య చేతుల మీదుగా అందజేశారు. కట్టం సాయి చిత్రపటానికి పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, పినపాక మండలం ఎంపీడీవో రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. జానంపేట గ్రామపంచాయతీకి సర్పంచ్ గా ఎదుగుతాడు అనుకున్న సాయి రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం బాధాకరమైన విషయం అన్నారు.



## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు

- సుధీర ప్రాంతాల నుండి తరలివస్తున్న భక్తులు

**చిగురుమామిడి, విశాల భారతి** కోరిన కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా వెలిగొందుతున్నటువంటి కరీంనగర్ జిల్లా చిగురుమామిడి గ్రామ శివారులోని శ్రీస్వయంభు పామ్ బండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి వారికి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శ్రీశ్రీశ్రీ గురూజీ ఉమేష్ స్వామి చేతులమీదుగా అత్యంత వైభవపీతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం కావాలని, భక్తులు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ నిర్మాణం పనులు 80శాతం పూర్తయ్యాయని స్వామివారి భక్తులు సహకరిస్తే త్వరలోనే విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని కోరారు. మరో కొండగట్టుగా దినదిన అభివృద్ధి చెందుతున్న పామ్ బండ శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణంలో భక్తులు భాగస్వామ్యం అయి జన్మధాన్యం చేసుకోవాలన్నారు. ఈ పూజ కార్యక్రమంలో కరీంనగర్, సిద్ధిపేట, హుస్నాబాద్, హైదరాబాద్, మానకొండూర్, వరంగల్, పెద్దపల్లి సుధీర ప్రాంతాల నుండి భక్తులు షష్టి పూజలో పాల్గొన్నారు.

## సొంత నిధులతో బిటి రోడ్డు గుంతలు పూడ్చిన మాజీ సర్పంచ్

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండల పరిధిలోని తీదేడు ఎక్స్ రోడ్ నుండి గ్రామానికి వెళ్లే బీటి రోడ్ గుంతల మయంగా మారింది. గతంలో వేసిన బీటీ రోడ్లుకు గత పది సంవత్సరాల నుండి నిధులు మంజూరు చేయకపోవడంతో చింతపల్లి మండలంలోని తీదేడు నెలవలపల్లి, తిరుమలాపురం, గడియగౌరారం, కురంపల్లి, కిష్టరాయనపల్లి, వింజమూర్, హమంతాలపల్లి, మల్లారెడ్డిపల్లి, చింతపల్లి గ్రామాల్లోని బీటీ రోడ్లు పూర్తిగా వర్షాలకు గుంతల మాయంగా మారాయి. సేవా దృక్పథంతో పదవి ఉన్న లేకున్నా తన గ్రామానికి తన వంతు సహాయ సహకారం అందించాలనే ఉద్దేశంతో ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి సర్పంచ్ పదవి పూర్తయి ఆరు నెలలు అయినప్పటికీ తన గ్రామం పై ఉన్న ప్రేమ తో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నప్పటికీ, తన సొంత ఖర్చులతో గుంతల మయంగా మారిన బీటీ రోడ్డుపై మట్టిని పోయించి వాహన దారులకు ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం తన గ్రామ అభివృద్ధి కోసం తాను ఎల్లవేళలా ముందుండి గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తానని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ



ప్రజలు వారు గ్రామానికి చేస్తున్న సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, దాసరి మారయ్య, మాజీ ఉప సర్పంచ్ ధరణి పతి రమణారావు, శ్రీను, కొరివి గిరి, మురళి, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మావో ఆశయా సాధనకై ఉద్యమిద్దాం

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్

**మహబూబాబాద్, విశాలభారతి:** కంబాలపల్లి గ్రామంలో కామ్రేడ్ మావో 48వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్కె బాబన్న అధ్యక్షతన నిర్వహించిన సభలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె మదార్ మాట్లాడుతూ 1976 చైనాలో కామ్రేడ్ మావో అమరత్వం పొందారు. కామ్రేడ్ మావో నాయకత్వంలో చైనా దేశంలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు ఎంచుకొని గ్రామీణ ప్రాంతాలలో ప్రజా సమస్యలను తీసుకొని గ్రామీణ ప్రజలను పోరాటాల వైపు వచ్చే విధంగా కృషిచేసి ప్రజా గేరిల్ల ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలను విముక్తి చేస్తూ పట్టణ ప్రాంతాలలో కూడా కార్మికులను వివిధ వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ చైనా దేశంలో ఓ పెద్ద ఎత్తున మావో



నాయకత్వంలో పోరాటాలు జరిగినాయి. లక్షలాది మంది అమరవీరుల త్యాగంతో చైనాలో కమ్యూనిస్టు రాజ్యాన్ని తీసుకొచ్చి తరితమ భేదాలు లేకుండా ప్రజా రాజ్యాన్ని కామ్రేడ్ మావో స్థాపించారు. కామ్రేడ్ మావో పోరాట స్ఫూర్తిని తీసుకొని భారతదేశంలో ప్రజలు అనేక ఉద్యమాలు విప్లవకారుల నాయకత్వంలో చేస్తున్నారు. విప్లవ కార్లు చేస్తున్న ప్రజా పోరాటాలను అనిచివేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు వేస్తూ ప్రజా ఉద్యమాలపై ఉక్కు పాదాన్ని మోపుతూ ప్రజానాయకులను ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ జైళ్ల పాలు చేస్తున్నారు. భారతదేశంలో ప్రశ్నించే గొంతుకులను అనగదొక్కుతూ ప్రజలపై ప్రభుత్వాలు ధమన కాండను కొనసాగిస్తున్నాయి కావున మావో చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశంలో ప్రజా ఉద్యమాలలో అమరులైన అమరుల త్యాగాల స్ఫూర్తిగా మనమందరం ఈ ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ధమనకాండ కు, నిర్బంధానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సనప పోమ్మయ్య, ఉపేందర్, రామచంద్రు, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్, అరుణోదయ నాయకులు బద్దుల పాపయ్య, పార్టీ స్థానిక నాయకులు యాస రంగన్న, నరసన్న, వీరన్న, వెంకన్న, లింగన్న, కల్క, ఎలమంచమ్మ, రాజన్న, భద్రన్న, కొమరయ్య, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి నూతన అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ నియామకం పట్ల హర్షం

- సంతోషం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసిన దొబ్బల బిక్షపతి

**చిగురుమామిడి, విశాల భారతి** టిపిసిసి నూతన అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,ఎస్సి సెల్ మాజీ మండల అధ్యక్షుడు దొబ్బల బిక్షపతి సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో స్థానిక ఎన్నికల్లో సంపూర్ణ విజయాలు సాధించడంతో పాటు బూత్ స్థాయి నుండి పార్టీ మరింత పటిష్టం కావాలని ఆకాంక్షించారు. బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యానికి మహేష్ కుమార్ నియామకమే నిదర్శనమని బిక్షపతి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కొత్త అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి సారథ్యంలో వారి మార్గదర్శకాలకు అనుగుణంగా రామంచలో పార్టీ అభివృద్ధికి అందరితో కలిసి కృషి చేస్తామని బిక్షపతి తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని బిక్షపతి పేర్కొన్నారు.



## గణపయ్యకు ఘనంగా పూజలు

**మునుగోడు విశాల భారతి** మండల కేంద్రంలోని రామాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు. సోమవారం జర్నలిస్టు పెరుమాల్ల ప్రమోద్ కుమార్ లావణ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. గణనాధుడి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖ సంతోశాలతో ఉండాలని కోరారు. అర్చకులు బొల్లోజు శ్రీకాంత్ చారి, శిర్గమళ్ళ రమేష్, పెరుమాళ్ళరాజీవ్, కురిమిళ్ళ నందీశ్వర్, ప్రణీత్, రోహిత్ పాల్గొన్నారు.



## శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో గణనాథునికి ప్రత్యేక పూజలు

**చింతపల్లి, విశాల భారతి** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం ప్రాంగణంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా రాజరాజేశ్వరి ఉత్సవ కమిటీ కార్యకర్తలు 30 మంది దీక్షను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు రవికుమార్, గోవిందు ప్రసాద్, సోమరాజు ప్రదీప్, కుందేళ్ళ చెన్నయ్య, సోమరాజు సాయి, నర్సింహా, కడారి క్రిష్ణ, యాచారం ఆంజనేయులు, ప్రవీణ్, సతీష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు



## వినాయక మండపాలను సందర్శించి పూజలు చేసిన ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, విశాల భారతి** ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి 13వ వార్డు కౌన్సిలర్ టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ 13వ వార్డులో ఏర్పాటుచేసిన పలు వినాయక మండపాలను సందర్శించి గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. వార్డు ప్రజలు ఎమ్మెల్యే, కౌన్సిలర్ కి శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఇంటికి విచ్చేసి ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కౌన్సిలర్ వార్డు డెవలప్మెంట్, ప్రత్యేక సమస్యలైనా రోడ్లు, కాలువల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది. వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి రోడ్లు కాలువలకు కావలసిన నిధులు త్వరలో మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు , ఆర్డిఓ, పట్టణ ఏసిపి ,పట్టణ సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులు మైనార్టీ యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి సభ్యత్వ నమోదు కన్వీనర్ గా లాబిశెట్టి భానుచందర్

**వేల్పూర్ విశాల భారతి** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు వేల్పూర్ మండల కన్వీనర్ గా లాబీశెట్టి భానుచందర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి వేల్పూర్ మండల కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలేటి మల్లికార్జున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కన్వీనర్ గా నీయమించినందున బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని భానుచందర్ తెలిపారు.





## వరద బాధితులను ఆదుకుంటాం

- సహాయంలో మేముంటాం

**సూర్యాపేట, విశాల భారతి** పకృతి వైపరీత్యం వల్ల వచ్చిన భారీ వర్షాల కారణంగా సూర్యపేట జిల్లాలో భారీ నష్టం సంభవించింది. మేము సైతం వరద బాధితులను ఆదుకుంటామని చిన్నారులు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమం, ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లాలో వరదల కారణంగా బాగా నష్టం జరగడం వల్ల సంబరాలు జరుపుకోవడం సముచితం కాదని భావించి.. అట్టి సన్మాన కార్యక్రమానికి సేకరించిన డబ్బులను సూర్యాపేట జిల్లాలోని వరద బాధితులకు సహాయార్థం కావాలని పిల్లలు నిర్ణయించి ఉపాధ్యాయుల సహకారంతో ఒక మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. మా డబ్బులను సూర్యాపేట జిల్లాలో నష్టపోయిన వరద బాధితులకు అందజేయాలని ఎమ్మెస్సార్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు 1,50, 116 రూపాయలు, ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ దురాజుపల్లి విద్యార్థులు 1,00 116 రూపాయలు మొత్తం 2,50,232 రూపాయలు, సోమవారం సాయంత్రం పాఠశాల కరస్పాండెంట్ కోల్లు శ్రీనివాస్, డైరెక్టర్ బి. ప్రభాకర్ , ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఉమా, ఎం. ఎస్ ఆర్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు సేవ దృక్పథం, సామాజిక బాధ్యత కలిగి ఉండటం అభినందనీయమని ,ఇదే దృక్పథాన్ని కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఇన్చార్జి డిఆర్డిఏ పిడి వి.వి అప్పారావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, సిపిఓ ఎల్. కిషన్, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.


## త్రాగునీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు

- సాగర్ కెనాల్, శ్రీరామ్ సాగర్ కెనాల్ లలో నిమర్జనం చేయొద్దు

**సూర్యాపేట, విశాలభారతి** జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దని, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమర్జనం చేయవద్దు అని ఎస్పి కోరారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే ఫీ.. ఓ.ఫీ.రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హని కలిగే అవకాశం ఉన్నది అన్నారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చెరువులు, కుంట లలో నిమర్జనం చేసుకోవాలని సూచించారు. నిమర్జనం కోసం



వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైనది అని అన్నారు. నిమర్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దు, డీజే లు ఉపయోగించవద్దు, బాణాసంచా కాల్చవద్దు అని ఎస్పి కోరారు.



## 10 మంది పై దాడి చేసిన పిచ్చికుక్క

**ఆర్మూర్ విశాల భారతి** నందిపేట్ మండల కేంద్రంలో సోమవారం పిచ్చికుక్క 10 మంది పై దాడి చేసి గాయపరిచింది. ఒక్కసారిగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మండలంలోని ప్రతిరోజు ఏదో ఒకచోట గాయపరుస్తున్నట్లు తెలుస్తుంది. గాయపడిన పదిమంది నందిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందారు. కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి కుక్కల సంతానోత్పత్తిని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**కుక్కకాటుతో ఒకరి పరిస్థితి విషమం:**

పదిమందిని గాయపరచడంతో అందులోని 9 మందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నారు. అన్నారం గ్రామానికి చెందిన లసుంబాయి (70) పరిస్థితి విషమంగా ఉండడంతో నిజామాబాద్ జి జి హెచ్ కు తరలించినట్లు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. బాధితులు టీకాలు తీసుకోవాలని సూచించారు.



## ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:** ఖైరతాబాద్ గణనాథుడు ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. వినాయక చవితి వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఖైరతాబాద్ లోని వినాయకుడిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వినాయకుడిగా ప్రాచుర్యం పొంది, కోరిన కోరికలు తీర్చే గణపతిగా వినాయక నవరాత్రులలో లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ గణనాథున్ని దర్శించుకుంటారని తెలిపారు. విఘ్నాధిపతి అయిన ఆ లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు వీణ, అమీన్ పూర్ కౌన్సిలర్ కొల్లూర్ మల్లేష్, ముకేష్, రాజశేఖర్, వి. నారాయణ రెడ్డి, అశోక్, ఖైరతాబాద్ యూత్ సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు భద్రత కరువు

- శునకాల జనన నియంత్రణకు చర్యలు తీసుకోవాలి



**ఆర్మూర్ విశాల భారతి** వీధి కుక్కల సమస్య రోజురోజుకు అధికమవుతుంది. ఊర కుక్కలు నందిపేట్ మండల కేంద్రానికి చెందిన యువకుడిని మార్చి నెలలో గాయపరచడంతో మృతి చెందాడు. వీధి కుక్కల బెడద నివారణకు నిపుణుల సంఘాన్ని నియమించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ వైఫల్యం పై ప్రజలలో ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

**కారుణ్య పద్ధతికి మోకా లడ్డు:**
వీధి కుక్కలు రాబిస్ ప్రవళితే పౌరులు, ముఖ్యంగా పిల్లల ప్రాణాలకు తీవ్ర ప్రమాదకరమవుతుంది. దీని నివారించడానికి పలు పద్ధతులు పాటిస్తున్నారు. శునక జనన నివారణ శాస్త్ర చికిత్సలు (ఏ బి సి) రాబిస్ టీకా కార్యక్రమాలు చేపడుతున్నారు. మగ శునకంలో టెస్టు స్టీరెన్ హార్మోన్ విడుదలను తాత్కాలికంగా అడ్డుకోవడానికి దాని చర్మం కింద ఒక చీఫ్ ను పెట్టి కెమికల్ న్యుటరింగ్ చేస్తారు. వీధి కుక్కలను పట్టుకొని కెమికల్ న్యూటర్ చేసి రాబిస్ టీకా వేసి విడుదల చేసే సిఎన్ వి ఆర్ పద్ధతిని కొన్నిచోట్ల అనుసరిస్తున్నారు. ఏబీసీ కార్యక్రమం బాగా ఖర్చుతో కూడుకున్నది కాబట్టి స్థానిక సంస్థలు దానిని చేపట్టడం కష్టం.

**గత మూడేళ్లలో దేశీయంగా కేసులు**
2021 17,01,133
2022 21,80,185
2023 30,43,339

**కట్టుదిట్టమైన చర్యలే కీలకం:**
డాక్టర్. కర్నాటి శ్రీనివాసులు (ఎనిమల్ వెల్ఫేర్ సొసైటీ) వీధికిక్కుల బెడదను అధిగమించడానికి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు సాగాలి. జింకు గ్లూకోనేట్ మగసినకాల కెమికల్ మానిటరింకు అమెరికా ఆహార ఔషధ నియంత్రణ సంస్థ అనుమతించింది సిఎన్ విఆర్ వంటి పద్ధతులను అమలు చేయాలి. సునకాల యాజమాన్యాలు కూడా వీటి గురించి అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వం ప్రతి జిల్లాలో జంతు సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో వీధి కుక్కలకు జనన నిరోధక శాస్త్ర చికిత్సలు చేయడానికి సంచార యూనిట్ల ఏర్పడును పరిశీలించాలి. వీధి కుక్కల వీరంగంపై ఫిర్యాదు చేయడానికి వీలుగా హెల్ప్ లైన్ ను ప్రారంభించాలి.



## వీధి కుక్కల దాడిలో రెండు మేకలు మృతి

**చింతపల్లి, విశాల భారతి** వీధి కుక్కల దాడిలో రెండు మేకలు మృత్యువాత పాడిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం సోమవారం జరుపలతండ గ్రామానికి చెందిన జర్పుల రామకోటి తన మేకలను పొలం కు తోలుకు పోతుండగా ఒక్కసారిగా 10 వీధి కుక్కలు మేకల పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. తనకున్న కొద్ది మేకలలో రెండు చనిపోవడంతో జర్పుల కోటి సుమారు రూ.15 వేల నష్టం వాటిల్లందని ఈ మేకలే తనకు జీవనాధారం అని బోరన విలపించారు. గ్రామాలలో విచ్చలవిడిగ వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ పసిపిల్లలను సైతం గాయపరుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వీధి కుక్కలపై తగు చర్యలు తీసుకొని వీధి కుక్కల భారీ నుండి రక్షణ కల్పించాలన్నారు.




## డప్పు కళాకారుడికి జాతీయ అఖండ నంది అవార్డు ప్రదానం

- పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అవార్డు అందజేత
- అవార్డు పట్ల గ్రామస్థులు హర్షం

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** యాచారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర అంబేద్కర్ సాంస్కృతిక ఉద్యమాన్ని తన ఆటపాట ద్వారా ప్రజల్లోకి తీసుకవెళ్లడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఉద్యమ డప్పు కళాకారుడికి మోర్డ్ ఫౌండేషన్ సమర్పణలో జాతీయ అఖండ నంది అవార్డు తో సన్మానించారు. హైదరాబాదులోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం జాతీయ అఖండ నంది అవార్డును అంబేద్కర్ అందుకున్నారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ రాష్ట్ర కళా సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తాండ్ర అంబేద్కర్ తెలంగాణ ఉద్యమ సమయంలో ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధూమ్ ధామ్ కార్యక్రమంలో కళాకారుడిగా గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ అవార్డును ప్రముఖ నటులు శ్రీమణి , రజిత శ్రీనివాస్ , వంశీ చేతుల మీదుగా అందుకున్నారు. డప్పు కళా నైపుణ్యాన్ని గుర్తించి సహకరించిన గురుసమానులు ఆదివాసి సకల కళాకారుల డైరెక్టర్ కాత్తీ శ్రీధర్ కు అంబేద్కర్ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## అభివృద్ధిలో ఆదిభట్ల టాప్ పొజిషన్

- ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:**త్వరలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోనే అభివృద్ధిలో ఆదిభట్ల టాప్ పొజిషన్ లో ఉండనుందని ఆ మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆశ భావం వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా రూ. 5 లక్షల వ్యయం తో సీసీ రోడ్డు పనులకు నిరంజన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్ పల్లి , పటేల్ గూడ 12వ వార్డు (శివారెడ్డి కాలనీలో) మున్సిపాలిటీ నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు... దిశలవారీగా ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, 12వ వార్డు కౌన్సిలర్ నారాని మౌనిక సుధాకర్ గౌడ్ , సాయి, శ్రీరామ్, శ్రీనివాస్, రవి, ధనరాజు,నారాయణ, శివం, భాషమ్మ, శ్రీశైలం, నరసింహ, సత్తయ్య, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మార్వో

**నారాయణఖేడ్ విశాల భారతి** న్యాల్కల్ మండల్ అమ్రాబాద్ గ్రామానికి చెందిన బేగరి రవీందర్ తండ్రి రాంచందర్ అధిక వర్షంతో సౌట వాగు రావడంతో వాగు దాటే సమయంలో కొట్టుకోపోయి మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తక్షణమే మృతుడి కుటుంబానికి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి అన్ని కోరారు. సానుకూలంగా స్పందించి తక్షణ సహాయం క్రింద రూ .5 లక్షల చెక్కును ఎమ్మార్వో భూపాల్ మృతుడి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి చరవాణిలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అనివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారూ. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు ఉన్నారు.




## చందానగర్ సర్కిల్ 21లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది అరాచకం

- ఏ పనైనా అతన్ని కలవాలిస్సిందే,లేదంటే ఏ పని జరగదు
- జెస్సీ నుంచి డిసి వరకు జీ హుజూర్ అనాల్సిందే
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు
- పలుమార్లు తొలగించిన మళ్ళీ అదే స్థానంలో కొనసాగింపు
- అదేంటో లోగోట్టు పెరుమాళ్ళకెరుక

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** శేరిలింగంపల్లిలోని జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21 లో ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని,అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ఏళ్ల తరబడి జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21లో ఒకేచోట తిష్ఠ వేసిన తను ఆడిందే ఆటగా,పాడిందే పాటగా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. కేవలం సర్కిల్ లోని టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా చేరి నేడు జిహెచ్ఎంసి సర్కిల్ 21 నే తన గుప్పెట్లో పెట్టుకొని పెత్తనం చాలాయిస్తున్నాడని తోటి సిబ్బంది గుసగుసలాడుతున్నారు. జిహెచ్ఎంసి లోని అన్ని శాఖలకు తానే అధిపతిగా వ్యవహరిస్తూ..ఇక్కడ ఏ చిన్న పని జరగాలన్న అతని చల్లని చూపు,ఆశీస్సులు అనుమతి తీసుకోవాల్సిందేనని బాధితులు అంటున్నారు. ఎంతలా అంటే కనీసం డీసీ దగ్గరకు వెళ్లే దారులు సైతం ఇతని వైపుకు మళ్లుతాయని అంటున్నారు అతని బాధితులు.సర్కిల్ లో ఇతన్ని కలవాలంటే నమో శ్రీనివాస అంటూ కలవాల్సిందే. లేదంటే ఏ పని జరగదు అనేది చందా నగర్ సర్కిల్ మొత్తం పుకార్లు షికార్లు కొడుతున్నాయంటే ఇతని హవా ఏ రేంజ్ లో కొనసాగుతుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చని స్థానికలు వాపోతున్నారు.

**ఇంతకీ ఎవరితను అతని సీ(ను)నెంటి...?**
చూసేందుకు చెరిగిన జుట్టు, నెరిసిన గడ్డంతో సాదా సీదాగా చాలా అమాయకంగా,ఇతని చూస్తే..అయ్యో పాపం అనేలా కనిపిస్తాడు. కానీ ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే. మరోవైపు అతని అసలు విశ్వరూపం,వ్యవహారా శైలి మాత్రం అందుకు పూర్తి భిన్నంగా తగ్గేదెలే అనేలా ఉంటుంది. ఎప్పుడో పుష్కరకాలం క్రితం మున్సిపాలిటీగా ఉన్నప్పుడు ఔట్సోర్సింగ్ సిబ్బందిగా చేరి నేడు జీహెచ్ఎంసి గా చందానగర్ సర్కిల్ అభివృద్ధి చెందడంతోపాటు సదురు అవుట్సోర్సింగ్ సిబ్బంది అంచలంచలుగా ఎదిగి అందరిని తన దారికి మళ్లించి తను లేనిదే ఇక్కడ ఎలాంటి పనులు జరగవు అనే విధంగా సర్కిల్21 లో తన ప్రభావాన్ని కొనసాగిస్తున్నాడని టాక్.ఇతనికి కిందిస్థాయి సిబ్బంది మొదలుకొని డీసీ వరకు అతని ముందు అందరు 'జీ' హుజుర్ అనేలా చత్రాధిపత్యాన్ని కొనసాగిస్తున్నాడని సర్కిల్ పరిధిలో స్థానికులు చర్చించుకుంటున్నారు. ఎన్నో ఏళ్లగా చందానగర్ జిహెచ్ఎంసిలో తిష్ట వేసి కూర్చున్న సదరు ఉద్యోగి నేటికీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ అందరిని పట్టిపీడిస్తున్న సమస్యగా తయారయ్యాడని ఆరోపణలు వెల్లువెతున్నాయి.

**టౌన్ ప్లానింగ్ సెక్షన్ మొత్తం అతని గుప్పిట్లో...**
టౌన్ ప్లానింగ్ సెక్షన్ లోనూ అతని మాటే శాసనం. ఎవరికి ఏ పని కావాలన్నా నేను ఉన్న అంటూ మొత్తం నేను చూసుకుంటానని అన్నితనై వ్యవహరిస్తూ..అటు జిహెచ్ఎంసి అధికారులకు, ఇటు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి కొరకరాని కొయ్యగా తయారైయ్యాడని ఆ విభాగం బహిరంగ విమర్శిస్తున్నారు. అతన్ని అనేక సార్లు విధుల నుంచి తప్పించారు.కానీ అంతే వేగంగా అతనికున్న రాజకీయ అండ దండలు,పలుకుబడితో మళ్ళీ అదే స్థానంలో యధావిధిగా తిష్ఠవేసుకొని తిరిగి విధులు నిర్వర్తిస్తున్న తిరునుచూస్తే ప్రతి ఒక్కరు ఆశ్చర్య పోవాల్సిందే.మరి ఇంతలా బరితెగించి రెచ్చిపోతున్న ఉన్నత అధికారులు ఎందుకో చర్యలు తీసుకోవడానికి సాహసించటం లేదని వాపోతున్నారు.

**గత జోనల్ కమిషనర్ ఆదేశాలు సైతం బేఖాతరు**
...శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గా ఉన్న స్నేహ శభరిష్ గతంలో ఇతని వ్యవహారంపై సీరియస్ అయ్యారని సమాచారం. ఇతని ఆగడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో సదరు సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించినట్లు తెలిసింది. అయినా ఎందుకో మరి కొంతమంది అధికారులు ఇతన్ని వెనకేసుకొస్తున్నారని విశ్వసనీయ సమాచారం. కమిషనర్ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ ఇతన్ని పెంచి పోషించడంలో ఆంతర్యమేమిటో వారికే తెలియాలని సర్కిల్ ప్రజలు పెదవి విరుస్తున్నారు.
ప్రస్తుత జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గా వ్యవహరిస్తున్న అధికారి సైతం సదురు సిబ్బంది పై చర్యలు తీసుకోవడానికి ఎందుకు వెనకడుతున్నారో అంతుచిక్కడం లేదు. వరుసగా తీవ్రస్థాయిలో ఆరోపణలు, పత్రికల్లో వరుస కథనాలు వస్తున్న చర్యలు తీసుకోవడం లేదని చర్చాంశనీయమైంది. మరి ఇంతలా బరితెగించి అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోకపోవడం వెనుక సదురు సిబ్బందికి ప్రభుత్వంలోని పెద్దల అండదండ పుష్కలంగా ఉన్నట్లు చర్చ జరుగుతుంది.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి;** ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మండలంలోని పోచారం గ్రామానికి చెందిన బత్తుల నరేష్ (33) వృత్తి రీత్యా ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం అదే గ్రామంలోని వెంచర్ లో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా మృతి చెందడానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియలేదని పోలీసులు తెలిపారు. మృతుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదును నమోదు చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





## మానవత్వం చాటిన స్నేహితులు

- బాలగంగాధర్ తిలక్ యూత్

**వనపర్తి , విశాల భారతి::** చిన్ననాటి స్నేహితుడు అకాల మరణం చెందడం పట్ల స్నేహితుడు లేకపోయినా స్నేహితుడి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ స్నేహితులందరూ మానవతం చాటి స్నేహితులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని 21 వార్డు లో గల బాలగంగాధర్ తిలక్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాథుని వేడుకల్లో భాగంగా కాలనీ వాసులందరికీ అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్నేహితుడు వాళ్లతో కలిసిమెలిసి ఉన్న సమయంలో ఎలాంటి ఆశయాలు ,ఆలోచనలతో ముందుకు వెళ్లాలన్న దృఢ సంకల్పాన్ని దృష్టిలో ఉంచుకొని ఆశయ సాధన కోసం మంచి కార్యక్రమాలు చేస్తూ ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా ముందుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జయకృష్ణ, ప్రశాంత్, విజయ్, కార్తీక్, ఆనంద్, తేజ వర్ధన్, గోవర్ధన్, అరవింద్, స్టాలిన్, లడ్డు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## గీతంలో కాళోజీకి ఘన నివాళి

**పటాన్ చెరు,విశాలభారతి:** కాళోజీ నారాయణరావు 110వ జయంతిని సోనువారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్ట్ ఘనంగా నివాళులర్పించింది. కవిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ప్రజా కవిగా పేరొందిన పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గీతంలో నెలకొల్పిన కాళోజీ నారాయణరావు విగ్రహానికి గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆంగ్ల అధ్యాపకుడు ప్రొఫెసర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఘన నివాళులు అర్పించారు. కాళోజీ సగటు మానవుల సంక్షేమం కోసం తన జీవితాంతం కృషి చేశారంటూ, ఆయన మానవీయ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## లడ్డు ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు

- ప్రతి గణేష్ మండపంలో ముగ్గురు వ్యలేటర్స్ ఉండాలి
- సిఐ వెంకటయ్య.

**విశాలభారతి,కీసర :** కీసర గ్రామం సిద్ధార్థ కాలనీలోనీ వినాయకుడి లడ్డును ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు. వివరాల్లోకి వెళ్తే వినాయకచవితి పండుగ పురస్కరించుకొని కీసర గ్రామం సిద్ధార్థ కాలనిలో మిరాకిల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పారు.ఆదివారం అర్ధరాత్రి సుమారు మూడు గంటలకు గుర్తు తెలియని కొందరు వినాయకుడి లడ్డూను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న యూత్ సభ్యులు డాయిల్ 100 కి సమాచారం ఇచ్చారు.పక్కనే ఉన్న సి సి కెమెరాలు పరిశీలించి లడ్డు దొంగతనం చేసిన ఐదు గురు వ్యక్తులను పట్టుకున్న కీసర పోలీసులు. కీసర సి ఐ తెలిపిన వివరాల ప్రకారం వినాయక మండపంలో లడ్డు దొంగతం జరిగింది అని డయిల్ 100 కి కాల్ వచ్చింది అని తెలిపారు. సమగ్ర విచారణ చేసి లడ్డు దొంగలించిన నేరస్థులను పట్టుకున్నాం అని అన్నారు.అయితే నేరం చేసిన



వారు అంత మైనర్లు కావున ఫిర్యాదు చేసిన యూత్ సభ్యులు ఎలాంటి కేసు వద్దు అని వెళ్ళిపోయారు అని అన్నారు.ఈ సంధర్భంగా కీసర సి ఐ వెంకటయ్య గణేష్ మండపంలో ముగ్గురు వ్యాలెంటర్లు తప్పనిసరి రాత్రి సమయంలో ఉండాలి అని అన్నారు.గణేష్ మండపం వద్ద ఎలాంటి అవచ్చనియ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అని అన్నారు.అలాగే గణేష్ మండపంలో రాత్రి సమయంలో జూదం,కార్డ్స్ ఆడితే యూత్ సభ్యులపై చట్ట పరమైన చర్యలు తప్పవని అన్నారు.



# ప్రజావాణిలో పాల్గొన్న బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్

**బోడుప్పల్ ,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి గౌడ్ , కార్పొరేటర్ సుమన్ భూక్యా , కొత్త చందర్ గౌడ్ , బింగి జంగయ్య మున్సిపల్ కమిషనర్ జి. రామలింగం మరియు సంబంధిత మున్సిపల్ అధికారులు పాల్గొని ప్రజల దరఖాస్తులను అధికారుల సమక్షంలో స్వీకరించి వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్వీకరించబడిన దరఖాస్తులు మొత్తం 3, శానిటేషన్ విభాగానికి చెందినవి 1 , ఇంజనీరింగ్ విభాగానికి చెందినవి 1, మరియు ఒకటి అడ్మినిస్ట్రేషన్ సంబంధించినవి






# సొసైటీలలో లేకున్నా ఇళ్ల స్థలాలు

- అర్హులైన జర్నలిస్టులకు తప్పక న్యాయం
- మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి:** ప్రభుత్వ నిబంధన మేరకు సొసైటీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లస్థలం అందుతుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె రాములు పదవి బాధ్యత స్వీకారోత్సవ కార్యక్రమాన్ని బషీర్బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాములును అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల గోస ముఖ్యమంత్రి చేతుల మీదుగా జోహార్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత పత్రాలతో తీరిందన్నారు. ఇతర జర్నలిస్టులు ఎలాంటి అనుమానాలు అపోహలకు గురికావద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు. కొందరు జర్నలిస్టులు తాము ఎలాంటి హౌసింగ్ సొసైటీలలో సభ్యులుగా లేమని తమ పరిస్థితి ఏంటని ఆందోళన చెందుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. నిబంధనల మేరకు వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడికేషన్ లతో సంబంధం లేకుండా, సొసైటీలతో సంబంధం లేకుండా దరఖాస్తులు ప్రభుత్వం స్వీకరిస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో యూనియన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. గతంలో జర్నలిస్టులకు జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, గోపనపల్లిలలో ఇళ్ల స్థలాలు వచ్చాయన్న, అక్రిడేషన్ల సౌకర్యం వచ్చిందన్న కేవలం యూనియన్ చేసిన పోరాటాలె అని, ఇందుకు దేశోద్ధారక భవన్ వేదిక అని గతంలో చేసిన పోరాటాలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి జర్నలిస్టు వృత్తి ధర్మాన్ని పెంపొందించుకుంటూ సమాజంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ మాట్లాడుతూ సంఘాన్ని మరింత పటిష్టం చేయాలన్న దృక్పథంతోనే ఎలక్ట్రానిక్ మీడియా విభాగానికి చెందిన రాములును ఉప ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఏకం చేసి త్వరలోనే ప్రత్యేకంగా ఎలక్ట్రానిక్ మీడియా సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. సంఘంలో మహిళా జర్నలిస్టుల ప్రాధాన్యతను పెంపొందించేందుకు మహిళా విభాగాన్ని పటిష్టం చేసేందుకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతంగా పోరాటాలు చేసేది తమ యూనియన్ నేనని ఆయన అన్నారు. హెచ్ యుజె అధ్యక్షులు శిగా శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రవి కాంత్ రెడ్డి, హెచ్ యుజె ప్రధాన కార్యదర్శి షౌకత్, యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పాల్గొన్నారు.



# నిరంజన్ కు శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి, విశాలభారతి:** పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి రుజువు చేశారని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ బీసీ వెల్ఫేర్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గోపిశెట్టి నిరంజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుత బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి రుజువు చేశారని ఆయన అన్నారు. బీసీల అభ్యున్నతి కొరకు మరింత కృషి చేయాలని గోపిశెట్టి నిరంజన్ కి శేరి సతీష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, రేష్మ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, లుంగీ రాజు, రాజుముదిరాజ్, శేషగిరిరావు, రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పిసిసి అధ్యక్షుడికి ఘన సన్మానం

**-చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్**

**విశాలభారతి, చేవెళ్ల:** టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం ఆయన నివాసంలో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్ మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... తనపై కాంగ్రెస్ పార్టీ నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మరియు వీరితో పాటు చేవెళ్ళ నియోజకవర్గం లోని శంకర్ పల్లీ షాబాద్ నవాబ్ పెట్ మొయినాబాద్ చేవెళ్ళ మండలంలోనీ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను పరిశీలిన

**కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం**

**కూకట్ పల్లి, విశాలభారతి:**కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కూకట్పల్లి డివిజన్ ప్రకాష్ నగర్ లో డబల్ రోడ్లు,నూతంగా నిర్మిస్తున్న డ్రైనేజీ సిసి రోడ్లు మంచినీటి పైపుల నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని,కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**అతిథులుగా ఇన్చార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు.**

**కూకట్ పల్లి విశాల భారతి:** ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేస్తూ అనేక సందర్భాల్లో లంచాలు తీసుకునే ఉద్యోగులు ఉన్నారని,కానీ కేవలం ప్రభుత్వ వేతనంతో నిష్కల్మషంగా ఉద్యోగం చేస్తూ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ సమాజంలో గౌరవప్రదమైన ఉద్యోగం ఏదైనా ఉందంటే అది కేవలం ఉపాధ్యాయులే అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జివిఆర్ అన్నారు.కూకట్పల్లి మండల ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని స్కూల్ ఆవరణలో సన్మాన కార్యక్రమం శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జివిఆర్)పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, పుష్పరెడ్డి, మేకల రమేష్, మధు గౌడ్, గూడెపు నాగరాజు, సునిల్ యాదవ్, జ్యోతి, కృష్ణవేణి, ఎంఈఓ హరీష్ చంద్ర, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ ఉద్యమకారుడు యానాల లింగన్న కు వినమ్రంగా జోహార్లు

**తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ప్రస్తుత జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు యానాల లింగారెడ్డి ఆదివారం ఉదయం తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేస్తుండగా పాము కాటుతో మృతి చెందడం విషాదకరం.**

వ్యవసాయ కుటుంబంలో జన్మించిన యానాల లింగారెడ్డి చిన్నతనం నుంచే ప్రగతిశీల భావాలు కలిగి ఉండడంతో విద్యార్థి దశలో విద్యారంగ సమస్యల పోరాటం నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన వెనకడుగు వెయ్యకుండా స్వరాష్ట్ర సాధన కోసం ముందుంజలో ఉండేవాడు.

నకిరేకల్ ప్రాంతంలో నాడు నిత్య నిర్బంధంలో పోలీసుల నిర్బంధాలను ఛేదించి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో ఆయన పాత్ర గొప్పది.

తెలంగాణ ఉద్యమంలో నకిరేకల్ పట్టణంలో పరిసర ప్రాంతాలలోని ఉద్యమకారులు తమ ఇండ్లలో నిద్రపోలేని పరిస్థితి నిర్బంధం ఉండేది. అలాంటి నిర్బంధాలను తట్టుకొని కుటుంబ సమస్యలను అధిగమించి తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా నాయకత్వం వహించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా భావజాల వ్యాప్తి కోసం వాల్ రైటింగ్ చేసేవాడు.

తెలంగాణలో అధికారం చేపట్టిన నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం యానాల లాంటి ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించలేదు.

తెలంగాణ ఉద్యమంలో పీడీ యాక్ట్ కేసు తో జైలుకు వెళ్లిన డాక్టర్ చెరుకు సుధాకర్ , ఎమ్మెల్యే వేముల వీరేశం వెంట యానాల ప్రయాణం కొనసాగింపులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవను నిస్వార్థంగా చేశాడు.

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో మారిన రాజకీయ పరిణామాల దృష్ట్యా బిఆర్ఎస్ ను వీడిని డాక్టర్ చెరుకు సుధాకర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమ వేదికలో వ్యవస్థాపక సభ్యులుగా ఉండి ప్రజా సమస్యలపై పోరాటం నిర్వహించదనంతరం మారిన పరిణామాల దృష్ట్యా కాంగ్రెస్ పార్టీలో చేరా.రు వేదికలు వేరైనాప్పటికీ ఆయన లక్ష్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం సామాజిక సేవలో ముందంజలో ఉండడమే లక్ష్యంగా ప్రతినిత్యం ముందుకు వెళ్లేవాడు. అటు వ్యవసాయం చేస్తే కుటుంబాన్ని పోషించుకుంటూ ఉద్యమంలో భాగస్వామ్యం అయేవాడు.


ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు అసహజ మరణాలు క్రమక్రమంగా ఓ తరం వెళ్ళిపోయ్యేలా అవుతుంది...

మినీ ఉస్మానియాగా తెలంగాణ ఉద్యమంలో పేరుగావింపబడిన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంగా తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్, ప్రస్తుత ఎమ్మెల్యే వేముల వీరేశం నాయకత్వంలో జరిగిన తెలంగాణ ఉద్యమంలోని సకల జనుల సమ్మె వంటవార్పు ,రాస్తారోకులు, బంద్ ,నిరసనలు , మిలియన్ మార్చ్ సాగరహారం ,రైలు రోకో అనేక కార్యక్రమాలో యానాల లింగారెడ్డి నాయకత్వం వహించాడు.విద్యార్థి ఉద్యమాకారులకు భరోసాతో ధైర్యాన్నిస్తూ ఉద్యమంలో ముందుకు తీసుకువెళ్ళేవాడు. అందరిని కలుపుకునే మృదు స్వభావంతో ఇంత పనిలో ఉన్నప్పటికీ కొంత సమయాన్ని వెచ్చించి సాటి మనిషి ని ఆప్యాయంగా పలకరించే యానాల లింగన్న మరణం మరువలేనిది.

తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మె జరుగుతున్నప్పుడు నాటి సీమాంధ్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాదుకు బస్సులను తరలిస్తున్న సమయంలో పెద్ద ఎత్తున నకిరేకల్ పట్టణంలో బస్సులను అడ్డుకోవడంలో ఆయన పాత్ర కీలకమైంది.

జైలు ,నిర్బంధాలు ,లాఠీ దెబ్బలు అటు పోట్లను ఎదురుకున్నాడు.ప్రగతిశీల భావాలు కలిగి ఉన్న యానాల లింగారెడ్డి సామాజిక ఉద్యమాల వైపు మక్కువగా ఉండేవాడు.యాడ వున్నాఓ లింగన్న మళ్లీ వస్తావా మా కాడికి అంటూ కళాకారులు పాటలు పాడుకుంటూ కన్నీటి సంద్రోహం నడుమ అంత్యక్రియలను నిర్వహించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఒక్కరొక్కరు అకాల మరణం చెందడంతో ఓ తరం వెళ్లిపోతుండడంతో భవిష్యత్తు తరాలకు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు.

**యానాల కు వినమ్రంగా జోహార్లు అర్పిదాం..**



**వేముల గోపీనాథ్**
**తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు**
**9666800045**



# భక్తుల కోర్కెలను గణపయ్య తీర్చుతాడు

- ఎమ్మెల్యే శ్రీగణేష్
- విఘ్నాలు తొలగేలా వినాయక పూజలు

**విశాలభారతి, కంటోన్మెంట్:** ప్రజలు అందరూ గణేష్ నవరాత్రి ఉత్సాలను భక్తి శ్రద్దలతో నిర్వహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పిలుపునిచ్చారు. నియోజికవర్గంలో కొలువుతీరిన వినాయక మండపాల వద్ద విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు ఆ వినాయకుని కృపకు పాత్రులు కావాలని కోరారు. కంటోన్మెంట్ నియోజికవర్గం ఆరోవార్డు 6 నందమూరి నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాధున్ని ఆయన దర్శించుకున్నారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి స్థితిగతులకు తెలుసుకున్నారు. పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. మరో వైపు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మండపాలకు ఉచిత విద్యుత్ ను అందిస్తున్నారని తెలిపారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో లిఖేష్, తరుణ్, శరత్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పాలకీడు,విశాలభారతి:** 199192 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం పాలకు వీడు జడ్పిహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఉపాధ్యాయులు తెలుగు ఉపాధ్యాయులు వీరభద్ర శర్మ ,సైన్సు ఉపాధ్యాయులు రామారావు ,తెలుగు ఉపాధ్యాయులు నారాయణరావు,జగన్నాథం ,మాథ్స్ టీచర్ కోటయ్య, హిందీ పండిట్ నరసింహ శర్మ, మరియు సోషల్ టీచర్ సత్తయ్య పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు, బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జూనియర్ కాలేజ్ లెక్చరర్ ఆనంద్ మరియు విద్యుత్ శాఖ ఏఈ మోతిరామ్, ఊపేంద్రా చారి సోషల్ టీచర్, లచ్చిరెడ్డి ,సైదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,వెంకన్న ,శ్రీను, బాలస్వామి , రామ నరసయ్య మరియు విద్యార్థినిలు నాగలక్ష్మి, రాములమ్మ ,లక్ష్మమ్మ ,సరళ ,పుష్పావతి ,కరుణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వం లో లేనివిధంగా పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్ణయించిన విషయం ఏమనగా ఈ ఒక్క సంవత్సరమే కాకుండా సంవత్సరానికి ఒకసారి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది.



# మావో ఆశయాలను సాధిద్దాం

**- సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి**

**విశాలభారతి,నూతనకల్ :** మార్కిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో అమరవీరుల స్థూపం ముందు కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి .రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరు అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగింది అని అన్నారు .చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడు అని అన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిల్చున్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవాన్నీ కి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుట తీవ్ర కృషి చేశారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితం ఆయన అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, చీమల సోమయ్య, ముండ్ల మల్లయ్య,యలమకంటి సత్తయ్య, పులుసు రాములు, కట్ట సేనారెడ్డి,యలమకంటి దినేష్, జటంగి శేఖర్, దశరథ, తదితరులు పాల్గొన్నారు.



# రానా దగ్గుబాటి , దుల్కర్ సల్మాన్ 'కాంత' షూటింగ్ ప్రారంభం

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా, దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ కొలాబరేషన్లో మోస్ట్ ఎవైటెడ్ మల్టీ లింగ్వల్ ప్రాజెక్ట్ "కాంత" హైదరాబాద్‌లోని రామా నాయుడు స్టూడియోస్‌లో పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైంది. విక్టరీ వెంకటేష్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. ఈ కొలాబరేషన్ గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరిరియన్స్ ని అందించదానికి రెండు క్రియేటివ్ పవర్‌హౌస్‌లను ఒకచోట చేర్చింది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ కు జోడిగా భాగ్యశ్రీ నటిస్తున్నారు. సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఈరోజు చిత్రీకరణ కూడా ప్రారంభమౌతోంది. 1950 మద్రాస్ బ్యాక్ డ్రాప్ లో హ్యూమన్ రిలేషన్స్, సోషల్ ఛైంజెస్ ని ఎక్స్ ప్లోర్ చేసే గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ గా ఈ సినిమా వుండబోతోంది. రానా దగ్గుబాటి మాట్లాడుతూ..కాంత కోసం వేఫేరర్ ఫిల్మ్స్‌తో భాగస్వామ్యం కావడం ఈ ప్రాజెక్ట్‌కి కొత్త డైమెన్షన్ ని యాడ్ చేసింది. క్యాలిటీ సినిమా పట్ల మా విజన్ ఒకేలా వుంటుంది. సురేశ్ ప్రొడక్షన్స్ 60వ యానివర్సరీని పురస్కరించుకుని, స్పిరిట్ మీడియాతో కొత్త శకానికి నాంది పలికేందుకు పర్ఫెక్ట్ మూవీ 'కాంత''. అన్నారు. హీరో దుల్కర్ సల్మాన్ మాట్లాడుతూ.. " స్పిరిట్ మీడియాతో 'కాంతా'తో ఈ జర్నీ ప్రారంభించడం పట్ల ఉత్సాహంగా ఉన్నాను. ఇది మానవ భావోద్వేగాల లోతులను ఆవిష్కరించే అందమైన లేయర్డ్ కథ. ఒక నటుడికి పెర్ఫార్మెన్స్ చేయడానికి చాలా స్కోప్ ఇస్తుంది. ఈ సినిమాకి ప్రాణం పోసినందుకు నేను థ్రిల్ అయ్యాను' అన్నారు డైరెక్టర్ సెల్వమణి సెల్వరాజ్ మాట్లాడుతూ"ఇటువంటి ప్రతిభావంతులైన నిర్మాతలు, క్రియేటివ్ టీంతో కలిసి పనిచేయడం ఆనందంగా వుంది. కాంతతో, మేము ప్రేక్షకులను గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వాలని లక్ష్యంగా పని చేస్తున్నాం' అన్నారు.

# 13 నుంచి జీ5లో 'రఘు తాత'



మహానటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం రఘు తాత. హోంబళే ఫిల్మ్స్ బ్యానర్ మీద విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ చిత్రానికి సుమన్ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ మూవీకి ఆడియెన్స్ థియేటర్లో మంచి రెస్పాన్స్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. సెప్టెంబర్ 13 నుంచి ఈ చిత్రం జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో అందుబాటులో ఉండనుంది. ఓటీటీ రిలీజ్ డేట్ ప్రకటించిన ఈ తరుణంలో కీర్తి సురేశ్ మాట్లాడుతూ.. 'నమ్మిన దాని కోసం నిలబడే ఓ ధైర్యశాలి పాత్రను రఘు తాత చిత్రంలో పోషించడం ఆనందంగా ఉంది. ఆ పాత్రకు జీవం పోయడం ఓ సవాలుగా అనిపించింది. ZEE5లో ఈ ఆకర్షణీయమైన కథనం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు చేరువ అవుతుండటం సంతోషంగా ఉంది' అని అన్నారు. హోంబలే ఫిలింస్ అధినేత విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ.. "రఘుతాత' ప్రపంచ డిజిటల్ ప్రీమియర్ కోసం ZEE5తో భాగస్వామి అయినందుకు మాకు సంతోషంగా ఉంది. విజువల్ ట్రీట్, ఎమోషనల్ జర్నీగా సాగే రఘు తాత చిత్రం ఈ ZEE5 ద్వారా అందరి వద్దకు చేరుతోంది. 'రఘుతాత' అనేది మాకు ఒక ప్రత్యేక ప్రాజెక్ట్. ఇది సున్నితత్వం, హాస్యంతో ఉండటమే కాదు సామాజిక సమస్యలను తెలియజేస్తుంది' అని అన్నారు. దర్శకుడు సుమన్ కుమార్ మాట్లాడుతూ.. "రఘుతాత' సినిమా మా జీవితంలో ఓ మరుపురాని ప్రయాణంగా నిలుస్తుంది. ఈ చిత్రం భాషా, ప్రాంతం అన్న తేడా లేకుండా అందరినీ అలరించగలిగింది. ఇక ZEE5లో ప్రపంచ డిజిటల్ ప్రీమియర్ కోసం ఎదురు చూస్తున్నాను' అని అన్నారు.



# నాన్న సూపర్ హీరో' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

నవ దళపతి సుధీర్ బాబు ఎమోషనల్ రోలర్‌కోస్టర్ రైడ్ 'మా నాన్న సూపర్‌హీరో'తో అలరించడానికి సిద్ధమౌతున్నారు. లూజర్ సిరీస్ ఫేమ్ అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై, CAM ఎంటర్‌టైన్‌మెంట్ తో కలిసి సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం దసరాకి ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. మెస్మరైజింగ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో సుధీర్ బాబు మధ్యతరగతి కుర్రాడి అవతార్‌లో స్కూటర్‌ను నడుపుతూ, స్కూల్ పిల్లలను పలకరిస్తూ కనిపించడం డిలైట్ ఫుల్ గా వుంది. తన చిరునవ్వు పోస్టర్‌కి పర్ఫెక్ట్ టచ్ యాడ్ చేసింది.ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. 'మా నాన్న సూపర్‌హీరో' మూవీ ప్రేమ, అనుబంధంకు నిజమైన అర్థాన్ని తెలుసుకుంటూ సోల్ ని కదిలించే జర్నీని ప్రారంభించిన ఫాదర్ అండ్ సన్ డ్రామా. ధీర్ బాబు సరసన ఆర్ణ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీలో సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని, అన్నీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# అక్షయ్ కుమార్ బర్త్ డే స్పెషల్ కన్నప్ప ప్రీ లుక్ పోస్టర్




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ పుట్టిన రోజు (సెప్టెంబర్ 9) సందర్భంగా కన్నప్ప టీం స్పెషల్‌గా సర్ ప్రైజ్ చేసింది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప చిత్రంలో అక్షయ్ కుమార్ శివుడి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అక్షయ్ కుమార్ పుట్టినరోజును పురస్కరించుకుని.. అక్షయ్ కుమార్ పోషించిన శివుని పాత్రకి సంబంధించిన ప్రీ లుక్‌ను రిలీజ్ చేశారు. రుద్రాక్ష మాలతో అలంకరించబడిన చేతిని చూపించారు. ముల్లోకాలను ఏలే పరమేశ్వరుడు.. భక్తికి మాత్రం దాసుడు అంటూ శివుని తత్త్వం గురించి చెప్పే డైలాగ్ పోస్టర్ మీద పెట్టారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంలో మోహన్ బాబు, ప్రభాస్, మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ వంటి భారీ తారాగణం ఉంది. విష్ణు మంచు తనయుడు అవ్రామ్ భక్త మంచు తిన్నడు పాత్రతో వెండితెరపైకి ఎంట్రీ ఇవ్వబోతున్నారు.డిసెంబర్‌లో ఈ చిత్రం ఆడియెన్స్ ముందుకు రాబోతోన్న సంగతి తెలిసిందే.

# "క" మలయాళం థియేట్రికల్ రైట్స్ సొంతం చేసుకున్న స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వేఫరర్ ఫిలింస్



యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న భారీ పీరియాడిక్ థ్రిల్లర్ "క" సినిమా అనౌన్స్ మెంట్ నుంచే ప్రేక్షకులతో పాటు ఇండస్ట్రీలో పాజిటివ్ బజ్ ఏర్పడింది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, టీజర్ తో పాటు వరల్డ్ ఆఫ్ వాసుదేవ్ సాంగ్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. "క" సినిమా గురించి వస్తున్న పాజిటివ్ టాక్ ఇతర చిత్ర పరిశ్రమల దృష్టినీ ఆకర్షిస్తోంది. తాజాగా "క" సినిమా సినిమా మలయాళ థియేట్రికల్ రైట్స్ ను స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రొడక్షన్ కంపెనీ వేఫరర్ ఫిలింస్ సొంతం చేసుకుంది. మలయాళంలో "క" సినిమాను వరల్డ్ వైడ్ గా ఈ సంస్థ థియేట్రికల్ రిలీజ్ చేయనుంది. "క" సినిమా ఫస్ట్ లుక్, టీజర్ చూసిన దుల్కర్ సల్మాన్ ఇంప్రెస్ అయి మలయాళ వెర్షన్ తమ వేఫరర్ ఫిలింస్ సంస్థలో విడుదల చేసేందుకు ముందుకొచ్చారు. స్ట్రాంగ్ కంటెంట్ తో "క" సినిమా ఈ క్రేజ్ ను క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా తెలుగు రైట్స్ ను నిర్మాత వంశీ నందిపాటి తీసుకున్నారు. ఇదే క్రమంలో త్వరలోనే తమిళ, కన్నడతో పాటు ఇతర భాషల బిజినెస్ క్లోజ్ కానుంది. ఈ సినిమాను త్వరలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు.



# లండన్ వీధుల్లో రాశీ ఖన్నా

టాలీవుడ్ టు బాలీవుడ్ రాశీఖన్నా జర్నీ గురించి తెలిసినదే. ఇక్కడ అడపాదడపా అవకాశాలు అందుకుంటున్న రాశీ ఇటీవల హిందీ చిత్రసీమపైనా గురి పెట్టింది. అక్కడ షాహిద్ లాంటి స్టార్ సరసన నటించింది. పెద్ద తెర, ఓటీటీ రెండు చోట్లా అవకాశాలు అందుకుంటూ కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తోంది. మరోవైపు తమిళంలోను ఈ బ్యూటీ నటిస్తోంది. హిందీలో వరుసగా ప్రయోగాలు చేస్తోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం `ట్వల్త్ ఫెయిల్` నటుడు విక్రాంత్ మాస్సేతో కలిసి మరో ప్రయోగాత్మక చిత్రంలో నటిస్తోంది. ఇది నిజ ఘటనల ఆధారంగా రూపొందుతోంది.గుజరాత్ అల్లర్లు, గోద్రాలో సబర్మతి ట్రెయిన్ దహనం నేపథ్యంలో రూపొందుతున్న `ది సబర్మతి రిపోర్ట్` తన కెరీర్ లో పెద్ద మలుపునిస్తుందని రాశీ భావిస్తోంది. గోద్రా సంఘటన, గుజరాత్ అల్లర్ల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. గతంలో IPS ఆఫీసర్ మనోజ్ శర్మగా నటించిన విక్రాంత్ మాస్సే ది సబర్మతి రిపోర్ట్‌లో హిందీ జర్నలిస్ట్‌గా నటిస్తున్నాడు. విక్రాంత్- రాశితో పాటు, జవాన్ నటుడు రిద్ధి డోగ్రా కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రం 3 మే 2024న భారీ స్క్రీన్ లలో విడుదల కానుంది. షాహిద్ తో యోధ తర్వాత రాశీకి ఇది మరో క్రేజ ఆఫర్. ? మరోవైపు తెలుగులో తెలుసు కదా, తమిళంలో మేధావి చిత్రాల్లోను రాశీ నటిస్తోంది. టిఎంఇ అనే హిందీ చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉంది. ఈ సినిమాలన్నీ రిలీజ్ లకు వచ్చే లోపు రాశీ వరుస ఫోటోషూట్లతో సోషల్ మీడియాల్లో అభిమానులకు టచ్ లో ఉంటోంది. ఈ భామ నిరంతర ఫోటోషూట్లు యువతరంలో గుబులు పుట్టిస్తున్నాయి. ప్రస్తుతం లండన్ ట్రిప్ నుంచి కొన్ని అరుదైన క్లిక్స్ ని షేర్ చేస్తోంది. అక్కడ మిట్ట మధ్యాహ్నం విహారంలో ఉన్నప్పటి ఫోటోగ్రాఫ్ ఒకటి అంతర్జాలంలోకి వచ్చింది. పూర్తిగా ఉలెన్ కోట్ తో కప్పుకుని, రాశీ స్టైలిష్ లుక్ లో కనిపించింది. లండన్ లో చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ఈ భామ స్పెషల్ కేర్ తీసుకుంటోందని అర్థమవుతోంది. లండన్ లో రాశీ రియల్ క్వీన్ ని తలపిస్తోందంటూ అభిమానులు ఈ లుక్ కి కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

# మత్తువదలరా2' కథ, క్యారెక్టర్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు



హీరో శ్రీ సింహా :

బ్లాక్ బస్టర్ మత్తు వదలరాకు సీక్వెల్ 'మత్తువదలరా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్ లో తన సైడ్ కిక్ గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యుజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో శ్రీ సింహ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. 'మత్తువదలరా2' కు ప్రీపరేషన్ చాలా బాగా జరిగింది. గెటప్స్, క్యారెక్టర్స్ స్టయిలింగ్ మారింది. 'హీ' టీం ఏజెంట్స్ గా చూపించాం. ఫస్ట్ పార్ట్ కన్నా యాక్షన్ సీన్స్ ఎక్కువగా వుంటాయి. రిలీజైయ్యాక హిట్ అయిన తర్వాత సీక్వెల్ చేద్దామని నాకు, చెర్రీ గారికి వుండేది. డైరెక్టర్ రితిష్ లాస్ట్ ఇయర్స్ స్క్రిప్ట్ రాయడం స్టార్ట్ చేశారు. ఫస్ట్ పార్ట్ లో వున్న క్యారెక్టర్స్ ట్రావెల్ అవుతాయి. డెలివరీ బాయ్స్ నుంచి ఏజెంట్స్ ఎలా అయ్యారనే లింక్ చూపిస్తాం. పార్ట్ వన్ పెద్ద హిట్ట్ హిట్ అయ్యిందని పార్ట్ 2 తీస్తే ఖచ్చితంగా ఒత్తిడి వుంటుంది. కానీ డైరెక్టర్ రితిష్ కి ఈ కథ ఫస్ట్ పార్ట్ కి మ్యాచ్ అయ్యేలా ఆర్గానిక్ గా వచ్చింది. అందుకే నేచురల్ గా అంతా సెట్ అయ్యింది. ఈ క్రెడిట్ అంతా డైరెక్టర్ దే. ఇదొక కొత్త స్ట్రాటజీ లా అనుకున్నాం. అనౌన్స్ చేస్తే బజ్ వస్తుంది. ఫస్ట్ పార్ట్ హిట్ కాబట్టి ఆడియన్స్ ఎక్సయిట్ అవుతారు. అయితే సినిమా పూర్తయి విడుదలకి వచ్చేసరికి దానిపై బజ్ తగ్గొచ్చు. ఎక్సయిట్మెంట్ పలచబడకముందే వేడివేడిగా వడించేయాలనే ఉద్దేశంలో ఇలా చేశాం. ఇప్పుడున్న బజ్ చూస్తుంటే మా స్ట్రాటజీ వర్క్ అయ్యిందనిపించింది. ప్రభాస్ గారు ట్రైలర్ లాంచ్ చేశారు. ఆయన చాలా ఎంజాయ్ చేశారు. టీజర్ ట్రైలర్ సాంగ్ చూసి చాలా ఎక్సయిట్ అయ్యారు. ఆయనకు జెన్యూన్ గా నచ్చితేనే అంత టైం స్పెండ్ చేస్తారు. ఫారియా ఫన్నీ క్యారెక్టర్స్ కి బాగా సెట్ అవుతుంది. నేచురల్ గా తనలో ఫన్ వుంటుంది. ఇందులో తన పాత్ర యాక్షన్ కూడా వుంది. ఈ క్యారెక్టర్ కి ఫారియా యాప్ట్. ఈ సినిమాలో తను సాంగ్ రాయడంతో పాటు కొరియోగ్రాఫ్ చేసింది. అది ప్రమోషన్స్ కి బాగా యూజ్ అయ్యింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.